మీరు మెట్రిక్యులేట్‌లు-
కాదా! కానిచో
మెట్రిక్యులేషన్ S.S.L.C. పరీక్షలకు
క్లాసుల్లోను, పోస్టువ్వారాను. గ్యారంటీ కాం
డుక్రింద ప్రత్యేక శిక్షణ నొసంగబడును.
ఇంతవరకు ఏ విధమైనా సరే.
ప్రిన్సిపాల్,
సెంట్రలు ట్యూటోరియల్ కాలేజి,
అరండలుపేట, గుంటూరు.

ఆంధ్రపత్రిక.

"SCABIOL"
AN IDEAL REMEDY FOR ALL SKIN DISEASES.
స్కేబియాల్
తీట, ఇష్టపగడ్డలు, మొటిమ, మున్నగు సకల చర్మవ్యాధుల నివారణకు అసమానమయినది. అంతట దొరకును. తయారుచేయువారు:
ది మధుర కాటేజ్ ఇండస్ట్రీస్,
80, దానప్పమొదలి వీధి, మధుర.

The Andhra Patrika, Madras. | Regd. No: 1118. | Vol 32. | SATURDAY. 28th July, 1945. | No. 100. | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

బ్రిటిష్ కార్మికపక్ష విజయం : కాన్సర్వేటివుల ఘోర పరాజయం

లియోపాల్డ్ అమెరీ ఓటమి

లార్డ్ లిస్టోవెల్ ఇండియాకార్యదర్శి?

ఇండియా విషయంలో అందరి ధోరణి ఒక్కటేనని మాజీ ఇండియాకార్యదర్శి

లండను, జూలై 26: ఇంగ్లాండులో కార్మికపక్షమే పార్లమెంటు ఎన్నికలయందు గెల్పొందినది అందువల్ల ఇండియా కార్యదర్శిగా ఇక అమెరీ ఉండడు. అమెరి హయాం పూర్తిగా తొలగిపోయినది. సామ్రాజ్యతత్వ ప్రతికూలపద్ధతులను కార్మికపక్షమువారు అనుసరించి ప్రజాభివృద్ధికరమార్గములను అమలుపరచుటకు కార్మికపక్షము మంత్రిపదవులను స్వీకరించుచున్నది. అని సుప్రసిద్ధ రాజకీయవేత్తయగు ప్రొఫెసరు జార్జి కాట్లిను గారు భారతదేశానికి కార్మికపక్ష విజయ సందేశముగా రాయిటరు ప్రతినిధితో అన్నారు.

లార్డు లిస్టోవెలుగారి అభిప్రాయములు

అమెరీస్థానే ఇండియా కార్యదర్శిగా రాదగినవాడు లిస్టోవెలు ప్రభువు-యితడు ఇదివరలో అమెరీ క్రింద ఇండియా సహాయకార్యదర్శిగాపనిచేసియుండెను. ఇతనికి 39 సం॥ వయస్సు. మూడునోజుల క్రిందట లిస్టోవెలు ప్రభువు లండను టైమ్సు పత్రికకు యీక్రిందిరీతిగా ఒకలేఖ వ్రాసెను.

భారతదేశంలో జాతీయాభిమానం పరిపక్వస్థితోంది. అట్టిజాతీయైకమత్యమును మనము హర్షించి ప్రోత్సహించాలి. అలా ప్రోత్సహించకపోతే, బలాత్కారంగానే యీ జాతీయోత్తేజము తన ప్రభావమును చూపించగలదు. ఇండియాలో ఏర్పడిన రాజ్యాంగ ప్రతిష్టంభనను తిరిగి మరొకసారి మనము సాగిస్తూ ఉండేయెడల బ్రిటిషు రాజకీయ నైపుణ్యము వ్యర్థమైపోయి యగును. భారతదేశము యెడల మనము నిర్వర్తించవలసిన విధిని నిర్వర్తించనివారమగుదుము.

అక్టోబరుమాసంలో ఇండియాలో శాసనసభల ఎన్నికలు ఎందుచేత జరుపకూడదు? మొత్తంమీద ఇండియా వ్యవహారంలో మనము స్థిరనిర్ణయంలేకుండా ఎప్పటికెయ్యది ప్రస్తుతమో ఆరీతిగా వ్యవహరిస్తూ కాలక్షేపం చేయడం యుక్తము కాదు. కర్తవ్యమేమిటో మనము శీఘ్రంగా నిర్ణయించి అమలుపరచాలి. ముందు చేయవలసిన పని విషయమై ఆలోచించుటకొఱకు ప్రస్తుతం కొంత విరామం ఏర్పడినదని లోకానికి, భారతదేశానికి స్పష్టంగా తెలిసేటట్లుగా కొత్త పార్లమెంటు ఏర్పడగానే, క్రొత్తమంత్రివర్గం ప్రకటించాలి.

అమెరీకి ఎన్నికలో అపజయం

1940 సం॥ సంవత్సరము ఇండియా కార్యదర్శిగా పనిచేసిన లియోపాల్డు అమెరీగారు ఇప్పుడీ పార్లమెంటు ఎన్నికలలో ఓడిపోయినారు. ఆయనకు ప్రత్యర్థిగా నున్న కార్మికపక్ష సభ్యుడగు ఘూర్మరుగారు స్పార్కు బ్రూకు డివిజనులో గెల్చాడు. కమ్యూనిస్టు సభ్యుడగు ఆర్. పి. దత్తుగారు కూడా పోటీ చేశారుగాని వారికి 1,853 వోట్లు మాత్రమే వచ్చాయి. అమెరీగారికి 8,431 వోట్లు వచ్చాయి. అల్లర్మను పెర్సీ ఘూర్మరుగారికి 14,065 వోట్లు వచ్చాయి. 49 వోట్లు రద్దు అయినాయి. మొత్తం 24,398 వోటర్లు యీ నియోజకవర్గంలో వోట్లు యిచ్చారు.

పామీదత్తుగారికి తగినన్ని వోట్లు రానందున డిపాజిట్టు మొత్తం కూడా గోల్పోయింది.

అమెరీగారి కుమారుడు కాప్టెను జూలియను అమెరీగారు కన్సర్వేటివు పార్టీ తరఫున మరొక నియోజకవర్గంలో ప్రెస్టను అనే కార్మికపక్ష అభ్యర్థిచే ఓడింపబడిరి.

అమెరీ గారు ఓడిపోయిరనే వార్త తెలిసినప్పుడు అమెరీ నిశ్చల హృదయుడై వార్తను విని ఊరుకున్నాడు.

అమెరీగారి ప్రకటన

స్పార్కు బ్రూకు నియోజకవర్గంలో ఇటీవల కొలది సంవత్సరాలుగా చాలా మార్పులు వచ్చాయి. ఈ మార్పులవల్లనే ఎన్నికల ఫలితముకూడా మారింది.

ఇండియా సమస్య విషయంలో నేను అవలంబించిన ధోరణికిన్నీ కార్మికపక్షము నిర్వచించిన ధోరణికిన్ని వ్యత్యాసంలేదు. కనుక, పార్లమెంటు ఎన్నికల మూలంగా కలిగిన కొత్తమార్పువల్ల ఇండియా వ్యవహారంలో కలిగెడి కొత్తమార్పు ఏమిన్నీ ఉండదు. నాకు అభ్యర్థిగా నిలువబడిన కమ్యూనిస్టు అభ్యర్థి యిండియా వ్యవహారములందు నేను అవలంబించిన ధోరణిని చాలా ఖండిస్తూ ప్రసంగాలు చేశాడు. కాని అందువల్ల ఏమీ ఫలితంలేకపోయింది అని అమెరీగారు అన్నారు.

కార్మికపక్షసభ్యుడు ఘూర్మరు గెల్చాడని ప్రకటించగానే ఆయను నడివీధిలోనే

2 వ పేజి చూడుడు

ఇండియా ఆఫీసురద్దు

అట్లీప్రధాని నిర్ణయం

లండను, జూలై 27: అట్లీ ప్రధాని ఇండియా ఆఫీసును రద్దుచేస్తాడని న్యూస్ క్రానికలు రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు. ఇకముందు ఇండియా వ్యవహారాలు డొమినియను కార్యాలయం అధికారంక్రింద నుండును. అందువల్ల తాము "వైటుహాలు"చే పరిపాలింపబడుచున్నామనే భారతీయనాయకుల మొర అణచవచ్చని అతని యుద్దేశమని, అతను వ్రాస్తున్నాడు. (రాయిటరు)

ప్రధానిపదవికి చర్చిల్ రాజీనామా:

అట్లీ అధ్వర్యాన మంత్రివర్గ నిర్మాణం

అమెరీ, బ్రెండెన్ బ్రాకెన్, హెూర్ బెలీషాలఓటమి

సోషలిస్టువిధాన అనుసరణకు అనువుగా బ్రిటిష్ ప్రజావాణి నిర్ణయం

లండన్, జులై 26: బ్రిటిష్ పార్లమెంటు ఎన్నికలలో కార్మికపక్షంవారికి అఖండమైన మెజార్టీ లభ్యమైనది. చర్చిల్ అధ్వర్యంకింద ఇప్పటివరకూ పరిపాలన సాగించిన కన్సర్వేటివ్ పక్షంవారికి మంత్రివర్గ నిర్మాణానికి తగినంత బలం చేకూరలేదు.

చర్చిల్ తన ప్రధానామాత్య పదవికి ఈ రాత్రి రాజీనామా ఇచ్చాడు. కార్మికపక్షనాయకత్వంకింద కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందని బ్రిటిష్‌రాజు క్లిమెంట్ అట్లీని కోరాడు. అట్లీ ఇందుకు అంగీకరించాడు.

కొత్తపార్లమెంటులో పక్షాల బలాబలాలు:

కొత్తపార్లమెంటులో వివిధపక్షాల బలాబలాలు ఈ విధంగా వున్నవి: (1) కార్మికపక్షం: 390 స్థానాలు; (2) కాన్సర్వేటివ్ పక్షం: 195 స్థానాలు; (3) లిబరల్ నేషనల్ పక్షం: 14 స్థానాలు; (4) లిబరల్ పక్షం: 11 స్థానాలు; (5) స్వతంత్రపక్షం: 10 స్థానాలు; (6) స్వతంత్ర కార్మికపక్షం: 3 స్థానాలు; (7) కమ్యూనిస్టుపక్షం: 2 స్థానాలు; (8) కామన్వెల్త్‌పక్షం: 1 స్థానం; (9) నేషనల్‌పక్షం: 1 స్థానం.

కార్మికపక్ష చరిత్రలో అపూర్వ సంఘటన:

బ్రిటిష్‌ప్రజలు కాన్సర్వేటివ్ ప్రభుత్వాన్ని రోసిరాజని కార్మికప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు ఈ కార్మికపక్షానికి నాయకుడు క్లిమెంట్ అట్లీ. అఖండమైన మెజార్టీబలంతో ఇకపై కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయదోలున్నాడని రాయిటర్ రాజకీయవిలేఖరి ప్రేజర్ వైటన్ వ్రాస్తున్నాడు. కార్మికపక్షానికి కామన్సుసభలో ఇంత అద్భుతమైన బలం చేకూరడం ఆ పక్ష చరిత్రలో అపూర్వమైన విషయం.

ఇండియామంత్రి అమెరీ హరో హరా!

ఇప్పటివరకూ ఇండియామంత్రిగా పనిచేస్తూవచ్చిన లియోపాల్డ్ అమెరీ పార్లమెంటు సభ్యత్వపు పోటీలో (స్పార్‌బ్రూక్ నియోజకవర్గం) ఓడిపోయాడు. కార్మికపక్షసభ్యుడు పి. ఘుర్మర్ అనే అతడు అమెరీని ఓడించాడు. ఈ ఎన్నికలో అమెరీకి 8,431 వోట్లు మాత్రమే వచ్చినవి. ప్రత్యర్థికి వచ్చిన వోట్లసంఖ్య 13,941 కమ్యూనిస్టుపక్షం తరఫున అమెరీతో పోటీచేసిన పామీ దత్తుకు 1,853 వోట్లు మాత్రమే వచ్చినవి.

లార్డ్ లిస్టోవెల్‌కు ఇండియామంత్రి పదవి?

అమెరీ స్థానే కొత్త కార్మిక మంత్రివర్గంలో సూటికి 90 పాళ్లు లార్డ్ లిస్టోవెల్ ఇండియా మంత్రి కావచ్చునని రాయిటర్ రాజకీయవిలేఖరి ప్రేజర్ వైటన్ సూచిస్తున్నాడు. లండన్‌లోని రాజకీయవర్గాలవారు. భారతజాతీయవాదులు కూడా లార్డ్ లిస్టోవెల్‌కు ఎక్కువ అవకాశం వున్నట్లు తెలియజేస్తున్నారట. ఇండియా కార్యాలయంలో సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్నప్పుడు ఇతడు భారతదేశ వ్యవహారాలను జాగ్రత్తగా పరిశీలిస్తుండేవాడు. ఏకారణం చేతనైనా ఇతడు కొత్త ఇండియామంత్రి కానిపక్షంలో ఆ స్థానంలో సర్ స్టాఫర్డ్ క్రిప్సును నియమించే అవకాశం కూడా వున్నది. ఐతే ఇండియామంత్రి కావాలనే ఆశయం క్రిప్సుకు వున్నదా అన్నది సందేహాస్పదమైన విషయం. ఆ పదవిలో పనిచేయవలసిందని ఆహ్వానిస్తే లార్డ్ లిస్టోవెల్ హర్షించవచ్చు.

ఆశ్చర్యం!

చర్చిల్ నాయకత్వంకింద పరిపాలన సాగిస్తున్న కాన్సర్వేటివ్‌పక్షానికి మొత్తంమీద ఘోర పరాజయమే సంభవించింది; తమకే విజయం సిద్ధిస్తుందని ఎంతోనమ్మకంగావున్న కొంతమంది కార్మికపక్షీయులకు సైతం ప్రత్యర్థుల వోటమి ఆశ్చర్యం కలిగించింది.

సోషలిస్టు విధానం: క్లిమెంట్ అట్లీ ప్రకటన

బ్రిటిషు ప్రధానామాత్య స్థానాన్ని అలంకరించబోయున్న క్లిమెంట్ అట్లీ జేమ్స్ వైటన్‌కు ప్రత్యేక ఇంటర్వ్యూలో ఇలా తెలియజేశాడు: "ఇది వాస్తవంగా అద్భుతమైన, అతి సంతృప్తికరమైన ఫలితమే. కార్మికపక్షం నిర్ణయించుకున్న సూత్రాల విషయంలోనూ, ఆ సూత్రాలను ప్రస్తుతపరిస్థితికి అనుగుణంగా ఆచరణలో పెట్టే విషయంలోనూ బ్రిటిషు ఓటర్లు సూచకారం చూపుతూ రనడానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. కార్మికపక్షానికి ఇంత స్పష్టమైన ఏకాభిప్రాయం ఈ దేశచరిత్రలో ఇదే మొదటి సారి. కార్మికపక్షంవారి సోషలిస్టు విధానాన్ని ఆచరణలో పెట్టడానికి ఈ మెజారిటీ సహాయపడుతుంది."

వైనాంట్ అభినందన

బ్రిటిష్ కార్మికపక్ష కేంద్ర స్థానమైన 'ట్రాన్స్‌పోర్టుభవనం'నుంచి క్లిమెంట్ అట్లీ ఇర కొంచెంసేపటికి బయటికి రాబోతున్నాడనగా, లండన్‌లోని అమెరికన్ రాయబారి జాన్ వైనాంట్ టెలిఫోను ద్వారా అట్లీకి తన అభినందనలను తెలియజేశాడు. కార్మికపక్ష విజయవార్త విని "ట్రాన్స్‌పోర్టు భవనం" వద్ద ఇసుకవేస్తే రాలకుండా ప్రజాసమూహంచేరి కోలాహలం చేయసాగింది. అట్లీ కనబడగానే, ప్రజలు విపరీతంగా హర్షధ్వనులుచేశారు.

పార్లమెంటు ఎన్నికల తొలి విజయ వార్తలు వెలువడుతుండగానే, బ్రిటిషు సామ్యవాదంవంక మొగ్గుతున్నదనే సూచనలు గోచరించ సాగినవి. ఏ నియోజకవర్గ వార్తను చూడబోయినా కార్మికపక్షం గెలుస్తున్నట్లూ, కన్సర్వేటివ్‌పక్షం ఓడిపోతున్నట్లూ గోచరిస్తూ వుండేవి. మొదట వచ్చిన వార్తలనుబట్టి కార్మికపక్షానికి సంబంధించి మెజార్టీ రాబోతున్నట్లు విశదమైంది.

(2-వ పేజీలో)

"స్వరాజ్యాన్ని మనంతట మనమే సాధించవలెను"

బ్రిటన్‌లో కార్మికప్రభుత్వం: గాంధిజీఅభిప్రాయం

"లేబరు గవర్నమెంటువారు ఉపకారము చేస్తారని ఆశపడేవారు ఇంకా ఉన్నారా?" అని గాంధీమహాత్ముడు మహాప్రశాంతముగా అన్నాడు. "ఇతరులు సాయము చేయవలెననే అపేక్ష ప్రజలకు ఇంకా పోలేదు. స్వరాజ్యము ఇచ్చేవారెవరు? అది మనంతట మనమే సాధించవలెను. నిమ్నజాతులవారి సంగతి ఏమయింది? హిందూ ముసల్మాను సమస్యా పరిష్కార విషయము ఏమయింది? ఈ విషయాలలో లేబరు గవర్నమెంటు ఏమి సాయము చేస్తుంది? మన భవిష్యత్తు మనచేతులలో ఉంది. ఇతరులదగ్గిరనుంచి తెచ్చుకొనేవి మిఠాయి ఉండలు కావు. గుండ్రని గులకరాళ్లు అవుతవి."

ఈ మాటలు గాంధీమహాత్ముడు ఇప్పటికి ఇరవై ఒక్క సంవత్సరాల నాడు అన్నాడు. 1924 సంవత్సరములో గాంధీ మహాత్మునికి బెరసాలలోజబ్బుచేసినప్పుడు పూనా శాసూన్ ఆస్పత్రిలో చికిత్సచేసినారు. ఆయన ఇంకా ఆస్పత్రిలోనే ఉన్నాడు. విడుదల చేయలేదు. మహాత్ముణ్ణి సందర్శించడానికి "యుగధర్మ" అనే గుజరాతు పత్రికాసంపాదకుడు సుమంత్ మెహతా అనే ఆయన వెళ్లినాడు. ఆ సందర్భములో బ్రిటిషు దేశములో లేబరు ప్రభుత్వము ఏర్పడబోతున్నదని సుమంతు చెప్పేసరికి గాంధీమహాత్ముడు పయివిధముగా చెప్పినాడు.

గొప్ప బాధ్యతను నిర్వర్తించవలసి ఉన్నది

అట్లీ, క్రిప్స్‌లకు ఆజాద్ అభినందనలు

కలకత్తా, జూలై 27: బ్రిటిష్ పార్లమెంటు ఎన్నికలలో కార్మికపక్షం గెల్చినందుకున్నూ అందువల్ల అట్లీగారు ప్రధాన మంత్రి కాబోవుచున్నాడు గనుకను అట్లీగారిని అభినందించుచు కాంగ్రెసు ప్రెసిడెంటుసఆజాదుగారు తంతివార్తపంపారు.

భారతదేశప్రజల తరఫున మిమ్ములను యీ ఎన్నికల విజయమునకై అభినందిస్తున్నాను. ఈ ఎన్నికలవల్ల ప్రాతసిద్ధాంతములు పోయి క్రొత్తసిద్ధాంతములు అమలులోనికి రాగలవని ఋజువవుచున్నది.

క్రిప్సుగారికి అభినందనాలు

భారతదేశ సమస్యా పరిష్కార విషయములో మనకు అభిప్రాయభేదములున్నప్పటికీ, భారతదేశ విషయమై మీరు చేసిన కృషి చాలా నిర్మలహృదయంతో మనస్ఫూర్తిగా చేసినదనే నమ్మకము నాకు కలదు. మీరుచేసిన కృషికి నేనుకృతజ్ఞుడను.

బ్రిటిషు కార్మికపక్ష విజయమును గూర్చి మాట్లాడుచు ఇలా అన్నారు:—

కార్మికపక్ష మంత్రివర్గం ఏమి చేయునో ఓర్పువహించి నిరీక్షించాలి. ఈ ఎన్నికలలో గెల్చిన కార్మికపక్షము చాలాగొప్ప బాధ్యతను నిర్వర్తించవలసి యున్నది. మొదటి ప్రపంచ సంగ్రామానంతరం బ్రిటిషువారుచేసిన ప్రమాదాలనే తిరిగి యిప్పుడు చేయకుండా మెలకువగా ప్రవర్తించాలి

కార్మికప్రభుత్వ సంకల్పం

నాయకుడు మేజర్ అట్లీ వివరణ

లండను, జూలై 26: ఇంగ్లాండుకు కొత్తగా ప్రధానమంత్రి కానున్న మేజరు క్లిమెంటు అట్లీగారు రాయిటరు ప్రతినిధితో యిలా అన్నారు.

విదేశాంగ వ్యవహారములందును, అంతర్జాతీయ వ్యవహారములందును కొత్త బ్రిటిష్ కార్మికపక్షమంత్రివర్గము ఎట్లా వ్యవహరించునో సూచించవలసినదిగా నన్ను కోరియున్నారు.

కొన్ని స్థిరమైన సంకల్ప విధానములను కార్మికపక్షమువారు తమ లక్ష్యములుగా ఎన్నికల కాలమందే నిర్వచించియున్నారు. ఆ సంకల్పముల ప్రకారం వ్యవహరించెదమని శపథంచేసి ఎన్నికలలోకి దిగియుంటిమి. ఆర్థిక హెూంశ్రేయస్సుగారు విదేశాంగ కార్యదర్శిగా ఉన్నప్పుడే యీ విదేశాంగ వ్యవహార సంకల్పములను అమలుపరచుటకు ప్రయత్నించాడు. ప్రపంచములో నూతన వ్యవస్థ ఏర్పడాలి. తద్వారా యుద్ధాలు రాకుండా చెయ్యాలి. అందుకొరకే తాము సదా కృషి చేస్తాము.

ప్రపంచమందలి అన్ని రాజ్యాలలోని సామాన్య ప్రజలకు బ్రతుకు తెరువు, జీవిత సౌఖ్యముల వృద్ధి కావాలి. ఇటువంటి ఆర్థికాభివృద్ధియే ప్రపంచమంతటను కలగాలి. వ్యవహారధోరణి విదేశాంగ వ్యవహార విధానమునకు అనుగుణమైనదేకాని భిన్నమైనది కాదు. మేము చెల్లడించిన యీసంకల్ప లక్ష్యమును వోటర్లు బాగా గ్రహించారని ఎన్నికలవల్ల బోధపడుతోంది. ఈ సంకల్పములను కొనసాగించుటకు కార్మికపక్షానికి పట్టుదలకూడా ఉన్నదని యీ ఎన్నికల వల్ల ఋజువవుచున్నది.

కొన్ని స్థిరసిద్ధాంతములను ఆదర్శములను అర్థంచేసికొని, అట్టి సిద్ధాంతములను ప్రస్తుత కాలావసరములకు అన్వయింపజేసి వర్తింపజేయుటకు వోటర్లు పూనుకొన్నారని యీ ఎన్నిక ఫలితములవల్ల విదితమగుచున్నది.

కార్మికపక్షము పార్లమెంటులో పూర్తిగా అధికసంఖ్యాకపక్షముగా ఎన్నుకోబడుటకు ఇంగ్లాండు చరిత్రలో ఇదే మొట్టమొదటి పర్యాయము. కనుక యిపుడు సోషలిస్టుపార్టీ సంకల్పములను కొనసాగించుటకు మనకు సాధ్యమగును.

దేశమంతటను కార్మికులే ఎక్కువగా వోట్లుయిచ్చారు. ప్రతి నియోజకవర్గంలోను, యింత్రాగారము లుండేచోట, గ్రామప్రాంతాలలోను వేర్వేరు జిల్లాలలోను కార్మికులు వోట్లు అధికమైనవి. అన్నీగాక, కార్మికపక్షము తరఫున మంచి దివ్యమైన అభ్యర్థులు ఎన్నికలలో నిలువబడ్డారు. యుద్ధంలో పోరాడి సేవచేసిన యువకులు చాలా మంది ఉన్నారు. వీరు పార్లమెంటులో సభ్యులై నూతన నవయుగోత్సాహమును చూపించెదరుగాక.

యుద్ధకాలంలో బ్రిటిషు ప్రజలు ఏ విధంగా ధైర్యంతో నిలువబడ్డారో అదే విధంగా క్రొత్త శకమొకటి యిప్పుడు ప్రారంభమై కొత్త పంథాను అనుసరింపవలసియున్న యీ సమయంలో కూడా బ్రిటిషుప్రజలు అట్టి ధైర్యసాహసములనే చూపించెదరుగాక. ప్రపంచ శాంత్యభ్యుదయములను సమకూర్చుటకు ప్రజాసామాన్య ప్రభుత్వమే చాలా కృషిచేయగలదని నేను విశ్వసిస్తున్నాను.

జపాన్‌దీవులపై దాడులు

గువాం జులై 26: 350 గాలికోట విమానాలు మూడు దళాలుగా వెళ్లిజపాను దీవులలోని ముఖ్యసైనిక లక్ష్యాలపై 2200 టన్నుల చిచ్చుబొంబులుపడవేసెను.

సంతాన ప్రదాయిని
మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే
వివాహం ఐన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందుకు వరసగా యేడురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.
ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.
ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.
ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.



గంటల పంచాంగం

పార్థివ సం॥ ఆషాఢ బ॥ చవితి
1945 సం॥ జూలై 28 శనివారం
శ॥ చ రా 3-18 శత ప 10-10 వర్జ్యం సా 4-16 మొ 5-47 కు.
బ॥ పంచమి జూలై 29 ఆదివారం
ఆ॥ పం రా 1-1 పూర్వా ఉ 8-56 వర్జ్యం సా 5-57 మొ 7-27 కు.

ఆంధ్రపత్రిక
పార్థివ సం॥ ఆషాఢ బ॥ చవితి
శనివారము

కార్మికపక్ష విజయం

భారత స్వాతంత్ర్యమునకు సంబంధించి తక్షణ భవిష్యత్తులో ఎన్నదగిన ఫలితములు ఏమీ సంప్రాప్తము కాకపోయినను, బ్రిటను ఎన్నికలలో కార్మికపక్షమునకు లభించిన అద్వితీయ విజయమునకు సంతసింపని భారత జాతీయవాది లుండరు. జాతీయ, అంతర్జాతీయ ప్రతీఘాత శక్తులకు ఆశ్రయమైన జాతీయ ప్రభుత్వము పోయి, స్వచ్ఛమైన కార్మిక ప్రభుత్వ మేర్పడుట శుభసూచకము. బాల్డ్విన్, చేంబర్లిన్ ప్రభృతుల నాయకత్వమున, అబిసీనియా విచ్ఛిత్తుకు, రిపబ్లికన్ స్పెయిను పతనమునకు కారణభూతమైన కన్సర్వేటివ్ పక్ష ఓటమి, వర్తమాన అంతర్జాతీయ రాజకీయ పరిణామమునకు అనుగుణముగనే ఉన్నది.

దేశాంతర వ్యవహారముల కంటే దేశాంతర్గత సమస్యలే ఎన్నికలలో అత్యంత ప్రాధాన్యమైనవనుటకు సందేహము లేదు. విదేశాంగ, సామ్రాజ్య విధానములలో కన్సర్వేటివ్, కార్మిక పక్షముల ప్రణాళికలలో విశేష వ్యత్యాసము లేదు. దేశాభివృద్ధి విషయమున కాన్సర్వేటివ్ పక్ష అంతిమ లక్ష్యము. కార్మికపక్ష కనీసపు కోర్కెకు మాత్రము సరితూగ గలదు. కాన్సర్వేటివ్ పక్షము దాదాపు 170 స్థానములను కోల్పోయినది. 1935 ఎన్నికలలో సంపాదించిన 358 స్థానములలో సగభాగమునైననూ నిలబెట్టుకొనలేక పోయినది.

జర్మనీపై విజయసంతముగ యుద్ధమును సాగించిన విన్‌స్టన్ చర్చిలు నాయకత్వమును ఎదుర్కొనుట అంత సులభమైనది కాదని ఆరంభమున బ్రిటిషు రాజకీయజ్ఞులే తలంచిరి. కార్మికపక్షమునకు మంత్రివర్గ నిర్మాణమునకు తగినంత మెజారిటీ రాదని కూడ భావించిరి. 1929 లో వలెనే తిరిగి లిబరలు పక్షముతో చేరి సంకీర్ణమంత్రివర్గము నే ఏర్పాటు చేసుకొనవలసిన స్థితి ఏర్పడవచ్చునని పలు యజ్ఞులు విశ్వసించిరి. కాని బ్రిటిష్ రాజకీయజ్ఞులకే ఆశ్చర్యకారణమైనది ఎన్నిక ఫలితము. ఇతర పక్షము లన్నింటి సమష్టి బలముకంటే కార్మిక పక్షము ఎక్కువ మెజారిటీని సాధించినది. కార్మికపక్షమునకు తన విధానమును నిర్నిబంధముగా అమలుజరుపుటకు అపూర్వ అవకాశము లభించినది. 1929-31 చరిత్ర పునరావృత్తము కాకపోవచ్చునని ఆశించువారికి ఆధారము ఏర్పడినది.

కార్మికపక్షమున కీవిధి విజయము సమకూరుటకు కారణమేమి అన్న ప్రశ్నకు సమాధానమంత సులభముగ లభింపదు. పోరాటము ప్రధానముగ కాన్సర్వేటివ్, కార్మికపక్షముల కు మధ్యనే జరిగినవి. లిబరల్ పక్షము ఇంచుమించు నామ రూపములు లేకుండ పోయినదని చెప్పవచ్చును. నాయకులు సర్ ఆర్చిబాల్డ్ సింక్లెయిర్, సర్ విలియం బెవరిడ్జ్ ఓడిపోయినారు. లోగడ కన్సర్వేటివ్ పక్షమునకు చెందిన స్థానములే హెచ్చుగ కార్మికపక్ష పరమైనవి. కాన్సర్వేటివ్ పార్టీ లక్ష్యములు, విధానములు యెడలనూ, చర్చిలు నాయకత్వము యెడలనూ బ్రిటిషు ప్రజలకు గల ప్రతికూల భావమే ఎన్నికల ఫలితములలో ప్రతిబింబించినది.

బ్రిటిషు ప్రజల జీవిత ప్రమాణమును వృద్ధిచేయుటకు సమగ్ర ప్రణాళికను తయారు చేసిన సర్ విలియం బెవరిడ్జ్‌పై కాన్సర్వేటివ్ అభ్యర్థి విజయమును పొందినంత మాత్రమున ఎన్నికలలో ఆ సమస్య ప్రధానము కాలేదని భావింపవీలులేదు. అదేవిధముగ, భారత దేశములో ప్రతిస్తంభనమే లేదనిన ఇండియా కార్యదర్శి అమెరీ, యుద్ధానంతరం వరకూ ఇండియా సమస్యలను పాతరవేయవలసిందే అన్న బ్రెండన్ బ్రాకన్ ఓటమివల్ల భారతసమస్య ప్రధానమైనదనిభావింపవీలుగాదు. చర్చిలు మంత్రివర్గమునకు చెందిన తొమ్మండుగురు ఓడిపోవుటయే గాక సంకీర్ణమంత్రివర్గంలో ఉండిన కార్మిక నాయకులందరు తిరిగి ఎన్నిక అగుట, చర్చిలు విధానమును నిరంతరం విమర్శించుతూ వచ్చిన కార్మిక సభ్యులు తమ స్థానములను నిలువబెట్టుకొనుట వీటివలన విదిత మవుతూఉన్న విషయం ఒక్కటే. చర్చిలు, లాయడ్ జార్జివలెనే, యుద్ధకాలమునకు పనికివచ్చునేగాని, శాంతి కాలమునకు పనికిరారని బ్రిటిషు ప్రజలు నిర్ణయించినారు.

భారతదేశమునకు సంబంధించి సంతవరకూ ప్రధానమైనది చర్చిల్, అమెరీ శకం ముగింపే. కార్మికప్రభుత్వం ఏదో త్రివ్విత్తలకెత్తుతుందని భారతీయులు వెనుకభ్రమించలేదు. ఇప్పుడూ భ్రమించుట లేదు. కార్మిక ప్రభుత్వ ప్రధాని మేజర్ ఆట్లీ సైమన్ కమిషన్‌లో సభ్యులు. ఆసందర్భంలో వీరు తయారుచేసిన మునాయిదా అసలు విషయములలో భారతీయాశయముల సంతృప్తిపరచలేదు. అంతేగాక 1917-18 సంవత్సరములలో బ్రిటిష్ కార్మిక పక్షము ఆఫ్రికావిషయమై గావించిన ఉదాత్త ప్రకటనమును అమలు జరుపుటకు అధికారము లభించినప్పుడు ఎట్టి ప్రయత్నమునూ చేసియుండలేదు. 1917 లో యూరప్ కార్మికసంస్థలు ప్రకటించిన లక్ష్యములను అంటిపెట్టుకొని వుండి, 1918 అనంతరం అధికారం తమ పరమైనప్పుడు ఆలక్ష్యముల కనుగుణంగా వలసల సమస్యను పరిష్కరించి వుండిన ప్రపంచము నురోవిధముగా ఉండేదికాదా అని బ్రిటిష్ కార్మిక ప్రముఖుడు జి. డి. కోల్ ప్రశ్నించినాడు. కొంతకాలమే అయినా, ప్రభుత్వంలో ఉండగా, బ్రిటిష్ కార్మిక నాయకులున్నూ ఆ నాటి లక్ష్యముల విస్మరించి ప్రవర్తించినారని కూడా వీరు తెలియజేస్తున్నారు.

కొత్త కార్మిక ప్రభుత్వం భారత సమస్యను పరిష్కరించుటకు ఎట్టి చర్యలు తీసుకొనవన్నదో చూడవలసి ఉన్నది. తమ ప్రకటనల అమలు జరుపుటకు ప్రయత్నింతురా? లేక భారతీయులలో ఏకీభావం లేనందున తాము చేయకలిగింది ఏమీ లేదని చర్చిలు అడుగు జాడలలోనే నడచెదరా? కార్మికపక్షము అధికారములోనికి వచ్చిన మధుక్షణంలో ఇండియా కార్యాలయమును రద్దుచేయుదుమని బెవిన్ ప్రకటించి ఉండెను. కాని తీరా అధికారములోకి వచ్చిన తరువాత ఇండియా కార్యదర్శి ఎవరు? అనే విషయమై ఊహాగానము ప్రారంభమైనది. ఇందువలన ప్రకటనలకునూ, ఆచరణకునూ అంత సంబంధ ముండునని తోచుటలేదు. ఏ పక్షము అధికారములోనికి వచ్చినను ఒక్క విషయమును గుర్తింపవలయును. బ్రిటను భవిష్యత్తేగాక, ప్రపంచ శాంతి భవిష్యత్తు వలస సమస్య సంతృప్తికర పరిష్కారము మీదనే ఆధారపడి ఉన్నది.

అమెరీ ఓటమి

1 వ పేజీ తరువాయి

జనులు చుట్టుముట్టి జయ జయ ధ్వానములు చేసిరి. అక్కడనే ఆయన ఫోటోతీశారు.

ఆట్లర్మను షూర్మరుగారి ప్రకటన

34 సంవత్సరాలు ఏకతీరుగా కామన్సు సభలో సభ్యుడుగా నుండివట్టి అమెరీని యీ ఎన్నికలలో ఓడించారనే గౌరవ భావము నేను వహిస్తున్నాను. ఈ భారం వహించుటలో గల జవాబుదారీని నేను వహించిన పదవిని నేను గ్రహించాను అని షూర్మరుగారు పకపక నవ్వుతూ కొంత దీర్ఘాలోచనతోనే అన్నారు.

నేనిక కార్మికవర్గాభివృద్ధికై నా శక్తి వంచనలేకుండా కృషిచేస్తాను.

పామిదత్తుగారి సంతోషం

పామిదత్తుగారు యిలా అన్నారు:— ఏమైతేం నేమి? అమెరీగారిని ఓడించుటే ముఖ్యమైనపని. అది నెరవేరింది.

హిట్లరు మూలంగా అమెరీ ఓడిపోయినాడు

1941 సం॥లో జర్మను విమానాలు స్పార్క్‌బ్రూకపుమీద తీవ్రంగా విమానదాడి జరిపి బాంబులు వేసినప్పుడు ఇక్కడ ఉన్నటువంటి అనేక వ్యాపారస్థుల వ్యాపార భవనములన్ని ధ్వంసమైనాయి. సంపన్నులనువారి ఇండ్లన్నిని నాశనమైనాయి. అందువల్ల ఇక్కడ చిరకాలంనుంచి కాపురముంటున్న యీ వ్యాపారస్థులున్నూ ద్రవ్యవంతులున్నూ యీప్రాంతాన్ని ఖాళీచేసి వెళ్లిపోయినారు. వారు ఖాళీచేసిన ప్రాంతంలోనికి కార్మికజనం విశేషంగావచ్చి కాపురమున్నది. వీరందరూ ఇచటి ఆయుధ యంత్రాగారములలో పనిచేయుటకు వచ్చారు. అందువల్ల స్పార్క్‌బ్రూకు డివిజనులో కార్మికపక్షపు వోట్లు ఎక్కువైనారు. కనుక కార్మికపక్ష అభ్యర్థి గెల్చాడు. కన్సర్వేటివు అభ్యర్థి అమెరీ ఓడిపోయినాడు. హిట్లరు నడిపించిన విమానదాడి ఫలితం ఇదంతా. ఈ డివిజనులోని మొత్తం వోట్లు సంఖ్య యుద్ధానికి పూర్వంకంటే, ఇప్పుడు 10 వేలు తగ్గింది. ఆవిధంగా తగ్గినవారందరూ కన్సర్వేటివు పార్టీవారే.

ఈ డివిజనులో 37 సంవత్సరములనుంచీ ఆట్లరు మను షూర్మరుగారు నివాసంగా ఉంటున్నారు. అందువల్ల చాలా పలుకుబడి సంపాదించారు.

ఎన్నికల ప్రచారం జరిగినప్పుడు. ఇండియా రాజ్యాంగ సమస్యను అమెరీగారు సరిగా పరిష్కరించడం లేదనిన్ని అందువల్ల అమెరీకి వోట్లుయివ్వరాదనిన్ని ఎవ్వరూ ప్రచారం చేయలేదు. బెంగాలు దేశంలో జరిగిన అమితంగా చనిపోవుటకు అమెరీగారే బాధ్యులని శూర్మరు ప్రతికూలపక్షమువారు వాదించారు. ఆ విషయంలో తాము బాధ్యులము కామని అమెరీగారు ఆ వాదనను ఖండించారు.

ఇంగ్లండులోని పెద్ద పరిశ్రమలన్ని ప్రయివేటు ఆసాముల వశమందుండి తొలగించి ప్రభుత్వము తీసికొని స్వయంగా నిర్వహించవలసి యున్నదనియు అందుకొరకే కార్మికపక్షము ప్రయత్నించునని శూర్మరు కార్మిక పక్షమువారు ప్రచారం చేశారు. ఆ ప్రచారం వల్లనే వారు వోట్లు సంపాదించి గెల్చారు.

జపానుయుద్ధం అయిపోయే వరకు చర్చిలు మంత్రివర్గమే ఉండాలని మంచిదిగనుక కన్సర్వేటివు పక్షం వారికే వోట్లు యివ్వవలసినని అమెరీగారు ప్రచారం చేశారు. కాని యీ ప్రచారంవల్ల ఫలితం లేకపోయింది.

పి. వి. నీలుగారి ప్రకటన

ఇంగ్లాండులోని భారతీయ కాంగ్రెస్ వారుల కమిటీకి కెయిర్మను అను పి. వి. నీలుగారు యిలా ప్రకటించారు,

ఇండియాలో ఉన్న వర్తక ప్రభుత్వ సిద్ధాంతమును తొలగించుటకు బ్రిటిషు ప్రజలు సుముఖంగా ఉన్నారు. ఇండియా ఇంగ్లాండుల స్నేహము పెంపొందించుటకు బ్రిటిషుప్రజలు స్థిరసంకల్పులై యున్నారు. అందువల్లనే చిరకాలంనుంచీ కన్సర్వేటివులకు ఆటపట్టయియున్న స్పార్క్‌బ్రూకు నియోజకవర్గంలో అమెరీ ఓడిపోవుట తటస్థించింది. ప్రగతిశీలుల కోరికలు కొలది మాసములోనే ఈ పరిణామము. ఈ ఎన్నికల మూలంగా అమెరీగారు ప్రమాదంగా చర్చిలు ప్రభుత్వంగ్రహించుకొని యింకా ఆయనకన్నా ఎక్కువ కార్మిక ముంచి ఆయనకన్నా ఎక్కువ కార్మిక పక్షపాతి అయిన మరొకరిని ఆ స్థానము చేయవలసి వస్తుంది. భారతీయులకు స్వాతంత్ర్యం త్వరగా నే ప్రసాదించవలసి.

ఆంధ్ర రా. డె. పార్టీ 4 వ మహాసభ

ఉపన్యాసకుల కాంగ్రెస్ దుర్వర్ణన

కాకినాడ, జులై 24: ఆంధ్ర రాడికల్ డెమొక్రటిక్ పార్టీ 4 వ మహాసభ యీ ప్రొద్దున అన్నదాన సమాజభవనంలో కె. కె. నీన్హాగారి అధ్యక్షతన జరిగినది. ఈ పార్టీవారి పతాకము ఎర్రజండాపైన తెల్ల కాగడాఉన్నది జి. ఎన్. హరిగారు ఎగరవేశారు. శ్రీమతులు సీత, అసూయ చేసిన ప్రార్థనగానముతో కార్యక్రమము మొదలయినది. ఎం. వి. శాస్త్రిగారు సత్కారమన్నారు. హనుమయ్య సప్తగారి పరోక్షమున ఎం. వి. వి. కె. రంగాచారిగారు ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసము స్రవతపరిచారు.

సభాధ్యక్షుడు, ప్రారంభకులు ఇంగ్లీషులో ఉపన్యసించినది జి. ఎన్. హరిగారు తెలుగులో చెప్పినారు.

కాంగ్రెస్ కన్సర్వేటివ్ పార్టీ!

అనిల్ బానర్జీగారు సభకు ఉపక్రమిస్తూ రాడెపార్టీ జన్మతత్త్వం వివరించారు. ఇది యుద్ధం మూలాన పైకివచ్చింది కాదు. ఇదికూడా స్వరాజ్యంకోసం పోరాడుతున్నది. అంతేకాదు భారత దేశంలోని రాడెపార్టీ ప్రపంచంలోని నుష్టశక్తుల నాశానికై పోరాడుతున్నది. అప్పుడే చాలావరకు జయమైనది. ఇంగ్లాండులో కన్సర్వేటివ్ పార్టీ ఎలాటికో ఇక్కడి కాంగ్రెసు అలాటిది. గణపరిమత్తుకోసం పాటుబడి తద్వారా రాజ్యాధికారము ప్రజలహస్తగతం చేయడానికి రాడెపార్టీ పోరాడాలని బానర్జీగారు హెచ్చరించారు.

సభాధ్యక్షుడు కె. కె. నీన్హాగారు రెండు గంటలసేపు ఉపన్యసిస్తూ సభా ప్రారంభకుని వలెనే విస్తారం కాంగ్రెసు దుర్వర్ణన చేశారు.

కొత్తశకం

కాంగ్రెసువారు యుద్ధఫలితాలను పంచుకో సిద్ధపడుతున్నారని కె. కె. నీన్హాగారన్నారు. ఆర్థేశ్వరదేలాలు పేరు కాంగ్రెసు మారించడంతో కాంగ్రెసు తత్వం నల్లడి అయినది. సైప్రాయి నాయకత్వం అంగీకరించి కాంగ్రెసు ప్రజలకు ద్రోహం చేసింది. కాంగ్రెసు పెట్టుబడిదార్ల సంస్థ అంటూ సింహాగారు నిందిస్తూ ఉద్రేకం తెచ్చుకొని మాట్లాడారు.

బొంబాయి ప్రణాళికవల్ల దేశంలో దాని సత్వం చిరస్థాయి అవుతుంది, కాని రాడెపార్టీవారము మేము వ్రాసిపెట్టిన ప్రజాప్రణాళికవల్ల స్వరాజ్యం లభిస్తుందంటూ సింహాగారు చెప్పారు. వేవెల్ ప్రస్తావన అంగీకరించి కాంగ్రెసు మత దృష్టిని పని చేస్తున్నది. కాంగ్రెసులో జాతీయ తత్వం తగ్గిపోయింది. మత సభ్యత సంపాదించలేక పోయింది. అయిపోయింది గాంధీ శకం పోయింది, అంతమయి పోయింది. నూతన శకం ఆరంభమయింది. మరో నాయకత్వం అవసరము. అందుకు కంకణం కట్టుకున్నారు రాడెపార్టీవారు. ప్రజల శక్తిని ఏకోన్ముఖం చేస్తాము. దేశి పెట్టుబడిదారులు, బ్రిటిషు పెట్టుబడిదారులు, ప్రజాద్రోహులు - వాళ్ళు కుట్రపన్నుతున్నారు. అలాచేస్తే రాడెపార్టీ విలవిల్లుతుందని కె. కె. సింహాగారు ముక్తాయింపు చెప్పారు.

మహాత్ముని సన్నిధిలో వివాహం

వార్ధా, జూలై 26: వార్ధాలో బజాజ్ వాడలో నేడు సంప్రదాయ్ నివాసులు, పట్టభద్రురాలు అను మిస్ లీలాయున్నూ మహారాష్ట్రబ్రాహ్మణుడైన దేశపాండ్యాగారున్నూ వేదోక్తంగా వివాహం చేసుకున్నారు. వీరిద్దరు కాంగ్రెసువారులే. స్వచ్ఛమైన తెల్లటిమల్లె పువ్వులూంటి కెలని ఖద్దరువస్త్రాలు కట్టుకొని, గాంధిమహాత్ముని సమక్షమున వచ్చి నమస్కరించారు. మహాత్ముడు వధూవరులు నిద్దరిని ఆశీర్వదించాడు. ఇక్కడ హాజరుగా ఉన్న జి. ప్రకాశంపంతులుగారున్నూ ఇదివరకే కాంగ్రెసు ప్రముఖులున్నూ పెళ్లికి దయచేసినవి.

బ్రిటిష్ కార్మికపక్ష నాయకుడు కొత్త ప్రధానమంత్రి మేజర్ క్లిమెంట్ అట్లీ

లేబరుపార్టీ నాయకుడు ఈ నాటి బ్రిటిషు సామ్రాజ్య ప్రధానామాత్యుడు క్లెమెంట్ అట్లీ. వయస్సు అరవైరెండు సంవత్సరాలు.

అట్లీ హెయిల్ బరిలోనూ ఆక్సఫర్డ్ యూనివర్సిటి కాలేజీలోనూ విద్యాభ్యాసము చేసినాడు. 1913 వ సంవత్సరములో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్సులో అధ్యాపక వృత్తిని చేపట్టినాడు. గొప్ప ఉపాధ్యాయుడు. గత ఐరోపా సంగ్రామములో పాల్గొన్నాడు. మేజరు పదవి పొందినాడు. 1919 లో స్టెప్నిపట్టణానికి మొదటి లేబరుపార్టి మేయరు అయినాడు. 1922 లో లైమ్‌హౌస్ నియోజక వర్గమునుంచి పార్లమెంటు సభ్యుడయినాడు. 1927 లగాయతు 1930 వరకున్నూ ఇండియా కమీషన్‌లో సభ్యుడుగా పనిచేసినాడు.

1931 లో పోస్టుమాస్టరు జనరల్ పని చేసినాడు. ఆసంవత్సరమునుంచే లేబరు పార్టి డిప్యూటి నాయకుడు అయినాడు. 1935 లో లాన్స్‌బరి స్థానములో లేబరు పార్టి నాయకుడుగా వచ్చినాడు. 1937 లో స్పెయిన్ రిపబ్లికన్ భాగాన్ని స్వయముగాపల్లి దూచినాడు. లేబరుపార్టిలో అతివాదులకున్నూ మితవాదులకున్నూ మధ్యస్థుడుగా ఉంటూ ఉంటాడు.

గంభీరోపన్యాసాలు చేసే ప్రజ్ఞ లేకపోయినందువల్ల ఆయన శక్తి సామర్థ్యాలకు తగ్గించి అంచనా వేస్తూఉండేవారు.

అట్లీ అప్రగల్భుడు. తన వ్యక్తిత్వాన్ని కానీ, తన సద్గుణాలను కానీ ఎన్నడూ ప్రదర్శించడు. లేబరు సమావేశాలలో కుర్చీ అంచునే ఎప్పుడెప్పుడు లేచిపోదామా అన్నట్లు కూర్చుంటాడు. ఇదంతా అతని అప్రగల్భతా చిహ్నము అని పెద్దలు అంటూ ఉంటారు. సహచరుల విషయములో దృఢ నిష్ఠ: కుశాగ్రబుద్ధిని జాయతి: అతి జాగ్రత్తి అతని విషయములో నెప్పుకోతగినవి అంతేకాదు, ఆదరణ యోగ్యములు. తాను నమ్మినవాటిని సరించే అతి జాగ్రత్తితో వివరిస్తాడు. ఇతర లేబరు నాయకులు బెవిన్ - నిరంతర పార్టి కార్యాలలో పాల్గొనే హెర్బర్ట్ మారిసన్ మొదలయినవారికి ఉన్న చొరవ అట్లీకి ఉన్నట్లు ఆయన అనుచరులలో ఎవరికీ తెలియదు.

బ్రిటిషు సోషలిస్టులలో క్లెమెంటు అట్లీ ఉత్సవ విగ్రహము అనిన్నీ, ఆయన సిద్ధాంతాలను అన్నిటిని మూలకూర్చున్న మూలవిరాట్టు ప్రొఫెసర్ హెరాల్డ్ లాస్కి లేదియనెపుడూ ఉంటాడనిన్నీ ప్రతీతి. ఇటీవలి సంఘటనలు ఈ విషయాన్ని రుజువుచేసినా చేయకపోయినా చర్చిల్ మంత్రి సంపాదించినంత జనరంజకత్వాన్ని పార్లమెంటులో ప్రతికూలపక్ష నాయకుడుగా ఉంటి సంపాదించలేక పోయినాడు.

ఏమయినప్పటికిన్నీ అట్లీ తన రాజకీయ సిద్ధాంతాలవల్లనే లోకానికి బ్రిటిషుదేశానికన్నీ క్షేమము అని విశ్వసిస్తాడు.

పూర్వము చిమ్సు రాంసే మేక్డోనాల్డ్ ప్రధానామాత్యుడుగా ఉన్నప్పుడు అట్లీ పార్లమెంటరి కార్యదర్శిగా ఉండేవాడు. మొదట లేబరు గవర్నమెంటు దీర్ఘకాలపు అనేక మంత్రాంగ సదస్సులలో పరిచేసినాడు.

చర్చిల్ కొయలిషన్ మంత్రివర్గములో ఈయన డిప్యూటి ప్రధానమంత్రి.

లేబర్ పార్టీ

లేబర్ పార్టీ బ్రిటనులోని సోషలిస్టు పార్టీ. ఈపార్టీ రెండవ ఇంటర్నేషనల్‌లో పాల్గొన్నది. ఈ పార్టీలో ఫ్రేబ్ యూనియన్లూ, కో-ఆపరేటివ్ సొసైటీలు, ప్రత్యేక రాజకీయవ్యవస్థలూ సభ్యత్వంకలిగి ఉన్నాయి. పార్టీ సభ్యత్వంబాగా పెరిగిపోవడంవల్ల కార్యవర్గంలో వివిధ రాజకీయ సంస్థల ప్రతినిధులకు స్థానాలు ఎక్కువ చేశారు. ఫ్రేబ్ యూనియన్లదే ఈ పార్టీలో పైమాట.

దేశంలోని పరిశ్రమలూ రాకపోకల సౌకర్యాలూ ప్రభుత్వం పేర్తనంగ్రించ ఉండాలని, సమాజంలో ఎక్కువ తక్కువలుండరాదని, ఇదంతా ఒక్కసారిగా జరిగేమాదిరివల్ల కాకుండా క్రమపరిణామంలో జరగాలని ఈ పార్టీవారి సిద్ధాంతం.

పెద్దన్నలో ఈ పార్టీ పూర్తిశాలిని వాంఛిస్తూ, దానికి తత్వాన్ని బోధిస్తూంటుంది. నాజీ దురాక్రమణ ప్రారంభమైనదగ్గరనుంచి ఆ దేశాలని గుర్తుకొని, దేశీక వ్యవహారాలలో నాజీ తత్వాన్ని ప్రదర్శిస్తూంటాడు.

బ్రిటిషు కామన్సు ఉండాలనే సోషలిస్టు అభిప్రాయం. అయితే భారతదేశానికి స్వరాజ్యం ఉండాలని, వలసలలో క్రమంగా స్వపరిపాలన ఏర్పడాలనీ కూడా వీరంటారు.

ఈ పార్టీవారి తక్షణ కార్యక్రమం ఏమిటంటే ఆర్థిక వ్యవహారాలూ, భూమీ, రాకపోకలూ, బొగ్గు, విద్యుచ్ఛక్తి, ఎగుమతుల కంట్రోలు అన్ని ప్రభుత్వం పెత్తనంలోనే ఉండాలనీ, రోజుకు పనిచేయవలసిన కాలం తగ్గాలనీ, అందరికీ తలదాచుకొనే నెలవు ఉండాలనీ సాంఘిక శాసనాలు అవసరమనీ, నిరుద్యోగులకు సహాయం చేయాలనీ.

ఈ పార్టీ 1924 లో ఒకసారి, 29 లో ఒకసారి అధికారంలోకి వచ్చినది. రెండు సార్లూ కూడా మెజారిటీలేదు. ఎప్పుడూ పైన చెప్పిన కార్యక్రమం ఆచరణలో పెట్టలేదు.

1931 లో రామ్సేమాక్డొనాల్డ్ పార్టీకి ద్రోహంచేసి వేరే ప్రభుత్వం ఏర్పరచడం వల్ల అతన్ని పార్టీలోనుంచి వెళ్ళగొట్టారు. అతడు నేషనల్ లేబర్ పార్టీ పెట్టాడు.

1931 నుంచీకూడా ఈ పార్టీ ప్రతికూలపక్షంగా ఉంటూవచ్చినది. చర్చిల్ ప్రధాని కావడంతోడనే ఈ పార్టీకూడా సంకీర్ణ మంత్రివర్గంలో చేరినది.

1935 ఎలెక్షన్లలో ఈ పార్టీకి 83, 15 వేల ఓట్లు వచ్చాయి. కామన్సుసభలో 168 స్థానాలు లభించాయి.

కార్మికపక్షం గెలుపు

(1-వ పేజీ తరువాయి)

చర్చిల్ ప్రభుత్వంలో పనిచేసిన ప్రముఖులు ఓడిపోయారనేవార్త రాగానే, నిజపరిస్థితి మరీ గ్రహించవలసి వచ్చింది. ఇండియామంత్రి అమెరీ, చర్చిల్‌కు కుడిభుజమనదగిన బ్రెండెన్ బ్రాకన్, హోర్ బెలీషా, హెరాల్డు మాక్మిలన్ సభ్యత్వ పోటీలలో ఓడిపోయారనే వార్తలు మొదటవచ్చినవి.

లిబరల్ పక్ష ఓటమి

సామాజిక భద్రతా ప్రణాళికను తయారుచేసి ఖ్యాతిగాంచిన సర్ విలియం బెవరిడ్జి (లిబరల్ పార్టీ నాయకులలో ఒకడు) ఓడిపోయినాడు.

మొత్తం మీద లిబరల్ పార్టీకి ఈ ఎన్నికలలో తీవ్రమైన పరాజయమే సంభవించింది.

లిబరల్ పక్ష నాయకుడు సర్ ఆర్చిబాల్డు సింక్లెర్ నియోజకవర్గంలో తీవ్రమైన పోటీయే జరిగింది. కాన్సర్వేటివ్ పక్ష అభ్యర్థి 60 వోట్ల వ్యత్యాసంతో గెలిచాడు. కార్మిక అభ్యర్థి కాన్సర్వేటివ్ అభ్యర్థికంటే 6 వోట్లు తక్కువ వచ్చి ఓడిపోయినాడు.

లిబరల్ పక్ష అభ్యర్థిని అయినప్పటికీ, మీగాస్ లాయడ్ జార్జి పతి (బ్రిటిషు మాజీ ప్రధాని లాయడ్ జార్జి కుమార్తె) గెలిచింది.

చర్చిల్ ప్రభుత్వాన్ని బలపరిచే లిబరల్ నేషనల్ పక్షంవారు కూడా బాగా దెబ్బతిన్నారు. ఈ పక్షనాయకుడు ఎల్మెస్టు గ్రీన్‌ను స్కాట్లాండులోని లీత్ నియోజకవర్గంలో కార్మికసభ్యుడు ఓడించివేశాడు.

కార్మికసభ్యులందరూ తమ తమనియోజకవర్గాలలో స్థానాలను బలపరచుకున్నట్లు ఈ ఎన్నికలఫలితంవల్ల స్పష్టపడుతున్నది. ఇదివరకు జరిగిన ఎన్నికలలో 3000 వోట్లుమాత్రమే మెజారిటీగావచ్చిన, ఏ. వి. అలెగ్జాండరుకు (మిశ్రమ మంత్రివర్గంలో సాంకాన్సా ప్రథమమంత్రి) ఈ ఎన్నికలలో 10 వేల వోట్లు మెజారిటీ వచ్చింది. స్థిరోదేశ, పరస్పరవిరోధాలు పార్లమెంటుసభలో తమస్థానాలను అంటిపెట్టుకొని కూర్చోవలసిన కాన్సర్వేటివ్ సభ్యులు చాలామంది సోపిలోకి కూడా రాకుండా పోయినారు.

కాన్సర్వేటివ్ ప్రముఖులైన చర్చిల్, విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్, వలసరాజ్య శాఖామంత్రి ఆలివర్ స్టాన్లీలు మాత్రం గెలిచారు. చర్చిల్ మంత్రివర్గసభ్యులైనవారు దాదాపు డజనుమంది పరాకాష్ఠ పైనారు. ఇదివరలో ఇండియా ప్రభుత్వములో ఆర్థికశాఖాసభ్యుడుగానూ, చర్చిల్ మంత్రివర్గంలో బ్రిటిషు యుద్ధ శాఖామంత్రిగా పనిచేసిన సర్ జేమ్స్ గ్రిగ్ ఇలా ఓడిపోయిన వారిలో ఒకడు.

ఓడిపోయిన బ్రిటిషుమంత్రుల పూర్తి వివరాలు (1) అమెరీ (2) బ్రెండెన్ బ్రాకన్ (3) సర్ వాల్టర్ ఫుల్టన్ స్లీ (పంచ సైన్యశాఖామంత్రి) (4) పెంకస్ శాంకెస్ (చర్చిలు అల్లుడు) (5) సర్ జేమ్స్ గ్రిగ్ (6) ఎల్మెస్టు గ్రీన్ (7) మెక్ మిల్లాన్ (8) కిన్చిగ్లూ.

ప్రధాని చర్చిల్‌కు 17000 వోట్లమెజారిటివచ్చింది. ఆల్బర్ట్ ఫిలిప్ హాన్‌కాక్ అనే అనామక కార్మికుడు ప్రధానిని ఓడించి చర్చిల్‌తోపాటే దేశాన్ని ఆశ్చర్యపరచాడు. ఏ పార్టీ పోయినా పోయినప్పటికీ ఈ కార్మికుడికి 10 వేలవోట్లు వచ్చినవి.

చర్చిల్ కుమారుడు రాండాల్ఫ్ చర్చిల్ కూడా ఓడిపోయినాడు.

కార్మికమంత్రుల విజయం

కార్మికపక్ష పార్లమెంటరి నాయకులందరూ గెలిచారు. కొత్తప్రధాని గాదోకున్న క్లిమెంట్ అట్లీకి పెద్దమెజార్టీ వచ్చినది.

లండన్ నియోజకవర్గలలో హెర్బర్ట్ మారిసన్, ఎర్నెస్ట్ బెవిన్ ఉభయులూ గెలిచారు.

విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్ 17000 వోట్ల మెజార్టితో కార్మిక అభ్యర్థిని ఓడించాడు. అస్వస్థత కారణంగా ఇతడు తన నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చేసుకోలేక పోయాడు.

కార్మికపక్ష ప్రముఖసభ్యుడు ఇమాన్యుల్ షిన్వెల్ గెలిచాడు. పార్లమెంటు సమావేశాలలో భారతదేశ వ్యవహారాల విషయమై ప్రత్యేక శ్రద్ధవహించే సభ్యులు గెలుపొందారు. సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌కు కన్సర్వేటివ్ సభ్యునికంటే 17,902 వోట్లు ఎక్కువవచ్చినవి.

ఇండియా లీగ్‌కు సంబంధించిన ప్రముఖ కార్మికసభ్యుడు రెజినాల్డు సోరెన్సన్‌కు కాన్సర్వేటివ్ సభ్యునికంటే 3708 ఓట్లు ఎక్కువ వచ్చినవి. భారత స్వాతంత్ర్యాన్ని బ్రిటన్ సమర్థించడం అవసరమని ప్రచారంచేసే కమిటీసభ్యుడు డబ్ల్యు. జి. కోవ్ వెల్ష్ నేషనలిస్టు పక్ష సభ్యుడు లైన్‌డేవిస్ మంచి మెజార్టీలతోనే గెలిచారు. కార్మికసభ్యుడు విలియం డోబీకూడా తన స్థానాన్ని తాను నిలుపుకొన్నాడు.

స్త్రీల సభ్యత్వం కార్మికపక్షం తరఫున 21 మంది స్త్రీలకు, కాన్సర్వేటివ్ పక్షం తరఫున ఒక స్త్రీకీ, మరొక స్త్రీకీ మొత్తం 23 మంది ఎన్నికలలో పార్లమెంటు సభ్యత్వం లభ్యమైనది. క్లిమెంట్ అట్లీకి తని నియోజకవర్గంలో 6780 వోట్ల మెజార్టీ లభ్యమైనది. సర్ జాన్ వార్డులామిల్నీ ఓడిపోయాడు.

పాత పార్లమెంటులో

ఇటీవల పార్లమెంటు రద్దయినప్పుడు వివిధపక్షాల బలాబలాలు ఈ విధంగా వున్నవి: ఆ నాడు ప్రభుత్వం తరఫున మొత్తం 414 స్థానాలువుండేవి; వీనిలో 358 కాన్సర్వేటివ్ పక్షసభ్యులవి. వీనిలో 27 లిబరల్ నేషనలిస్టు పక్షానికి చెందినవి ప్రతి కక్షులసంఖ్య 194; వీటిలో కార్మికపక్షానివి 163, లిబరల్ పక్షానివి 19, స్వతంత్ర కార్మికపక్షానివి 6, కామన్వెల్తు పార్టివి 3

బ్రిటిష్ పార్లమెంట్ సభ్యుల ఎన్నికవిధానం

నామినేషన్ పత్రాల దాఖలు, ఎన్నికల ప్రచారం, ఓట్ల పోలింగ్ పద్ధతులు

ఈనాటి బ్రిటిషు పార్లమెంటుసభ్యుల మొత్తం సంఖ్య 640. వీరిలో 603 మంది పట్టణాలవారూ - ఆయా పెద్దపెద్ద నగరాలలో భాగాలవారూ - పల్లెటూరు వారూ ఎన్నుకొంటారు. పన్నెండుమంది యూనివర్సిటి డిగ్రీలుపొందిన స్త్రీ పురుషులు ఆ యా యూనివర్సిటీల ప్రాతినిధ్యముకుగానూ ఎన్నుకొంటారు.

ఈనియోజకస్థానాల హద్దులు వగయిరాలన్నీ 1918 సంవత్సరములో నిర్ణయించినారు. అయితే అప్పటినుంచి జనాభా పెరిగి పోయినది. అందువల్ల కొన్ని నియోజకవర్గాలలో 30,000 మంది ఓటర్లకన్నా తక్కువగానూ మరికొన్ని నియోజకవర్గాలలో 150,000 మంది కన్నా ఎక్కువగానూ ఉన్నారు. ఈ హెచ్చుతగ్గులను అన్నిటినీ సరిచేయడానికోసము పెద్ద పెద్ద నియోజకవర్గాలను రెండు - మూడు-నాల్గు భాగాలుచేసి ఒక్కొక్క వర్గానికి ఒక్కొక్క సభ్యుణ్ణి ఎన్నుకొనేట్లు చేసినారు. ఈకారణమునుంచి ఇప్పుడు పార్లమెంటు సభ్యుల సంఖ్య 25 ఎక్కువయింది. ఉత్తర త్రా ఈ నియోజకవర్గాలకు హద్దులు శాశ్వతముగా ఉండేట్లు చేయడానికిన్నీ ఏ వర్గములోనున్నూ దామాషాను 50,000 మంది ఓటర్లకన్నా ఎక్కువలేకుండా ఉండేటట్లు చేయడానికిన్నీ ఏర్పాట్లుచేయ సంకల్పించుకొన్నారు.

ఓటర్ల యోగ్యత

బ్రిటిషువారు- ఇరవై ఒక్క సంవత్సరాలకుయిబడిన వయస్సుఉన్నవారు సుమారు 30000000 మంది ఉన్నారు. వీరందరున్నూ ఓటరులే. ఘోరనేరాలుచేసి శిక్షపడ్డవాళ్ళూ- చిత్త చాంచల్యము- మతిభ్రమణము వాళ్ళూ-ఎన్నికలలో లంచాలు వగయిరా నేరాలకు ఎలెక్షను లా ప్రకారము శిక్షపడ్డ వాళ్ళూ- ఓటర్లుకారు. ప్రభువులసభ (హౌస్ ఆఫ్ లార్డ్స్)లో ఉండే 780 మంది సభ్యులున్నూ కామన్సు సభాసభ్యులకు ఓటుచేయడానికి వీలులేదు. ఆ యా ఓటర్ల పేర్ల జాబితాను స్థానిక ప్రభుత్వము వారు తయారుచేసి ఉంచుతారు. ఆజాబితాను ఆయా ప్రదేశాలలో ఉండేవారు ఎప్పుడుబడితే అప్పుడు చూచుకోవచ్చును. ఆజాబితాలో తమ పేరు నమోదు కాకపోయినట్లయితే ఏ ఓటరుఅయినా రన పేరు నమోదు చేయించుకోవచ్చును. యుద్ధమువచ్చి జనాభాలో మార్పులు వచ్చినందువల్ల కొన్ని కొత్త నిబంధనలు చేసి ఆ జాబితాను తాజాగా ఉంచేట్లు చెసినారు.

ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేయించుకోడానికి ఆ నియోజక వర్గములో నివాసము ఉండడము ఒక్కటే కారణము కాదు. ఒక నియోజక వర్గములో నివసిస్తూ మరొక నియోజకవర్గములో వ్యాపారము వగయిరాలుచేస్తూ ఉన్నట్లయితే ఆ నియోజకవర్గము జాబితాలోకూడా పేరు నమోదుచేయించుకోవచ్చును. యూనివర్సిటి గ్రాడ్యుయేట్లున్నూ వారినివాస స్థానపు నియోజక వర్గానికి ఒక ఓటున్నూ యూనివర్సిటి ఓటరు ఉన్నందుకు ఇంకొక ఓటున్నూ ఉంటుంది. ఈ మాదిరిగా రెండు ఓట్లు హక్కు ఉన్నవారు మొత్తము ఓటర్లలో నూటికి పదిమందికన్నా ఎక్కువ మందిలేరు.

ఓట్ల బదలాయింపు

కిందటి రెండు సంవత్సరాలలోనూ జనులు అసంఖ్యాకముగా పటాలలో చేరి పంపుస్థలాలు ఆయా నియోజక వర్గాల జాబితాలలోనుండి పేర్ల తీర్దీలుకు వీలయిన నిబంధనలన్నీ ఎప్పటికప్పుడు చేస్తూ వచ్చినారు. మిలటరి వ్యవహారమునుంచి ఓటు ఇవ్వడానికి వీలులేకుండా పోయేట్లయితే పటాలములలో పనిచేసేవారు తమ ఓటు హక్కును తమ స్త్రీ జనానికి గానీ తమ బంధువులకుగానీ స్నేహితులకు గానీ బదలాయించ వచ్చును. అంటే పటాలములో ఉన్నవాడు రావడానికి వీలులేకపోయినందువల్ల ఆ పటాలములో ఉన్న వాని తరఫున వాని భార్యో-బంధువో-స్నేహితుడో ఎవరిని తన ఓటు వాడు ఇవ్వమని నియోగిస్తే వారు ఆ పటాలములో ఉన్న వానికిగాను ఓటు చేస్తారు. ఈమధ్య జరిగిన ఉపఎన్నికలలో ఈ బదలాయింపు ఓట్లు ఇవ్వడానికి అనేకవేలమంది వచ్చి ఓటుచేసి పోయినారు. అయితే పటాలములో ఉన్నవారు తమ ఓటును పోస్టు ద్వారా పంపించేఏర్పాట్లున్నూ చేసినారు.

అభ్యర్థుల యోగ్యత

ధరావతు

ఓటు హక్కుఉన్న ప్రతివారున్నూ ఎన్నికలలో అభ్యర్థి కావచ్చును. అయితే సివిల్ సర్వీసులో ఉన్నవారున్నూ కొంతమంది క్లెర్జిమెన్ (గురువులు) న్నూ అభ్యర్థులుగా ఉండడానికి వీలులేదు. యుద్ధము కారణమున్నూ దండకోలువుల్లో ఉన్నవారున్నూ అభ్యర్థులుగా ఉండడానికి వీలులేకుండా ఉంటారు. ఇన్నిమంది ఆ నిబంధన పోయినది. ఈ ఎన్నికలలో దండకోలువుల్లో ఉన్నవారు అనేకమంది అభ్యర్థులు అయినారు.

ఎన్నికలు నిశ్చయము చేయగానే స్థానిక ప్రభుత్వమువారు ఆ యా నియోజకవర్గాలకు ఒక్కొక్క దానికి ఒక్కొక్క రిటర్నింగ్ ఆఫీసరును నియమిస్తారు. అప్పుడే రెండు తేదీలు - ఒకటి నామినేషన్ రోజు - రెండోది ఓట్లు ఇచ్చే రోజు - నిర్ణయము చేసివేస్తారు. నామినేషన్ రోజున అభ్యర్థి అయిన వాడు రిటర్నింగ్ ఆఫీసరు ఎదట హాజరు అయి ఆ నియోజకవర్గానికి తాను అభ్యర్థిగా ఉండవలదుకొన్నట్లున్నూ, అందుకు అనుమతి పది మంది ఓటర్లు అయినా ఆమోదిస్తూ ఉన్నట్లు సీటర్ల సంతకాలున్నూ చూపించి తెలియజేసుకోవలెను. నూటయాభై పౌనులు ధరావతు కట్టవలెను. ఎన్నికలు అయిపోయిన తరువాత అభ్యర్థి ఓడిపోయినట్లయితే మొత్తము ఓట్లలో అనుమతము ఎనిమిదో వంతు ఓట్లుఅయినా ఆ అభ్యర్థికి పడి ఉన్నట్లయితే ధరావతుసొమ్ము వాపసు చేస్తారు. ఆమాత్రము ఓట్లున్నూ రాకపోయినట్లయితే ఆధరావతు నూటయాభై పౌనులున్నూ సర్కారు ఖాజానాకు జమ పడిపోతుంది.

ప్రచారఖర్చులు

నామినేషన్ రోజుకు రెండు మూడు వారాలకు ముందుగానే అభ్యర్థులు ప్రచారము సాగిస్తారు. ఓటుఇచ్చే రోజుకు మూడు నాల్గువారాలు ముందు సభలు చేయడమూ, ఉపన్యాసాలు చేయడమూ కోలాహలముగా జరుగుతుంది. ఒక అభ్యర్థి ఎన్నికలకు ఎంత ఖర్చుచేయవలసిందీ ఎట్లా ఖర్చుచేయవలసిందీ లా ప్రకారము నిర్ణయము అయ్యేఉంది. ఈమధ్య చేసిన శాసనము ప్రకారము నియోజకవర్గము పట్టణాల బాబతు అయినట్లయితే ఒక్కొక్క ఓటరుకు ఒక్కొక్క పెన్నీ చొప్పున ఖర్చుచేయవచ్చును. అదే పల్లెటూళ్ల నియోజకవర్గము అయినట్లయితే రెండు పెన్నీలు ఖర్చుచేయవచ్చును. ఏ మంటే రాకపోకలకున్నూ ఓటర్లు అందరినీ అభ్యర్థి కలుసుకోడానికిన్నీ పట్టణాలలో కన్నా పల్లెటి దిక్కుఅయితే ఎక్కువ ఖర్చు అవుతుంది. ఈ విధముగా నిర్ణయము చేసినందువల్ల నియోజకవర్గము పట్టణము బాబతు అయినట్లయితే 650 పౌన్లున్నూ, పల్లెటూరి బాబతు నియోజకవర్గము అయినట్లయితే 900 పౌన్లున్నూ ఒక్కొక్క అభ్యర్థి ఎన్నికలకు ఖర్చుచేయవచ్చును. అంతేకాదు. ఎన్నికలకు ఖర్చు చేసే ఖర్చుఅంతా న్యాయబద్ధముగా ఉండవలెను. ఓటర్లకు లంచము పెట్టడము ఎంత మాత్రమున్నూ పనికిరాదు. ఎన్నికలుఅయిపోగానే ప్రతి అభ్యర్థిన్ని రిటర్నింగ్ ఆఫీసరుకు తానుచేసిన ఖర్చుల జాబితాను దాఖలు చేయవలసి ఉంటుంది. ఆ ఖర్చుల జాబితాలో ఎంత మొత్తము ఎందుకు ఏ విధముగా ఖర్చుచేసిందీ వివరాలుచూపించవలెను.

ఎన్నికలకు ఖర్చులు అంటే అభ్యర్థి గెలవడానికి, ఓటర్లను తనవిషయమై నమ్మించడానికోసము న్యాయముగా చేసేఖర్చు. ఓటు చేయడానికి అయ్యేఖర్చులు అన్నీ అనగా ఓటుకాయితాలు అచ్చువేయించే ఖర్చు- ఓటుల పోలింగుస్టేషన్‌కు అయ్యే ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది.

వివిధపార్టీలు

ప్రచారము

బ్రిటిషు లా ప్రకారము రాజకీయ పార్టీల ప్రసక్తిలేదు. పార్టీ ఉండరాదని నిషేధించలేదు కూడానూ. కాని బ్రిటిషు రాజకీయాలలో యీ పార్టీలు చాలా ప్రాముఖ్యముగానే ఉంటూఉన్నవి. ఎవరి చిత్తమువచ్చిన పార్టిలోవారుచేరవచ్చును. అయితే 1940 వ సంవత్సరములో ఫాసిస్టు పార్టీని నిషేధించినారు.

అంటువల్ల ఆ పార్టీ లేదనే అనవచ్చును. ఈ సందర్భములో ఇంకొక విషయము కూడా గమనించవలసి ఉంది. ఎవరయినా అనిపరకు ఉన్న పార్టీలలో చేరడమే చేయనక్కరలేదు. కొత్తపార్టీలనుకూడా ఏర్పరచియవచ్చును. మామూలుగా ఆయా పార్టీలవారు వారి వారి సంఘాలశాఖలను చేతనయినంతవరకూ ఆయా నియోజకవర్గాలలో పెరుగుతూఉంటారు. ఆయాసంఘాల వారందరున్నూ కలసి పార్లమెంటుకు తమ అభ్యర్థిని నిర్ణయముచేస్తూ ఉంటారు.

ఎన్నికల సమయములో ఆయాపార్టీల వారుకష్టపడి ఎన్నికప్రచారము చేస్తారు. ప్రతి అభ్యర్థిన్ని ప్రతి ఓటరుకున్నూ తన సందేశాన్ని పోస్టుద్వారా పోస్టుఖర్చు లేకుండా ఉచితముగా పంపించుకోవచ్చును. మామూలుగా ఆ సందేశములో ఆ అభ్యర్థి ఫోటోగ్రాఫు - ఆయన రాజకీయ పద్ధతి మొదలయిన విషయాలను తెలుసుకోడానికి వీలుఉండదు. ఆ బాలెటు చీటిమీదనున్న అభ్యర్థులపేరుకు ఎదురుగుండా ఏపేరుకు ఓటుచేయదలచుకొంటే ఆపేరుకు ఎదురుగుండా × మార్కు పెడుతాడు. ఆ తరువాత ఆ బాలెటు చీటిని బాలెటుపెట్టె కంతలోనుంచి లోపలికి వేస్తాడు. ఈ విధముగా బాలెటు అంతా అతిరహస్యము సాగిపోతుంది.

వెనుకటి పద్ధతి

పూర్వము ఓట్లు ఆరోజురాత్రి కానీ మరునాడు కానీ లెక్కవేసేవారు. ఇప్పుడు అట్లాకాదు. యుద్ధము కొలువులో ఉన్నవారిఓట్లు పోస్టులో రావలెను. దేశాంతరాలలో ఉన్న స్త్రీల ఓట్లున్నూ పోస్టులో రావలసి ఉంది.

అభ్యర్థుల సమక్షములో రిటర్నింగ్ ఆఫీసరు ఓట్లులెక్క తయారు చేస్తాడు. ఏ అభ్యర్థికి అయితే ఎక్కువ ఓట్లువస్తవో ఆ అభ్యర్థి ఆ నియోజకవర్గానికి ఎన్నిక అయినాడని నిర్ధారణ చేస్తారు.

ఓటరు హక్కులు - అభ్యర్థి

ఓటరు ఓటుయిస్తానని కానీ ఇవ్వనని కానీ చెప్పవచ్చును. లేదా నేను ఎవరికి ఓటుయిచ్చేదిన్నీ ఇంకా నిర్ణయము చేసికోలేదనిన్నీ చెప్పవచ్చును. ఇంకా లేకపోతే నేను నా ఓటు ఎవరికి ఇచ్చేదీ చెప్పనే చెప్పను అని కూడా జవాబు చెప్పవచ్చును. ఓటరు తన యిష్టవచ్చినట్లు చెప్పవచ్చును. అందులో ఏ కోమముమున్నూ లేదు. అంతేకాదు. తన సొంతక్షేమము కోసము అభ్యర్థిని అనేక ప్రశ్నలున్నూ అడగవచ్చును. అయితే ఎన్నికల ప్రచారానికి బయలుదేరే వారు సర్వసాధారణముగా నిదానము కలవారూ అతి మర్యాదకలవారూ ఏ ప్రశ్నకయినా జవాబు చెప్పకలవారూ ఉంటారు. తమ అభ్యర్థిని గురించి ఆయన అంతవరకూ ప్రజాజీవనానికి ఏ విధముగా తోడ్పడ్డది మొదలైన వివరాలన్నీ ఎరిగినవాడుగా ఎన్నికల ప్రచారకుడు ఉంటాడు. అంతేకాదు. తన పార్టీ యొందుకు ఎప్పుడెప్పుడు ఏ విధముగా ఆ నియోజకవర్గానికి పాటుపడ్డదన్నీ ఇకముందు ఆ నియోజకవర్గానికి చేయవలసిన పనులను గురించిన్నీ చెప్పగలిగి ఉంటాడు. ఆ ప్రచారకుడు.

పగటిపూట సాధారణముగా ఆ అభ్యర్థే తనకుకావలసినప్రచారము చేసుకొంటాడు. ఏమంటే ఓటర్లు అభ్యర్థిని స్వయముగా చూడవలె ననుకోవడము సహజము. ఆయన రాజకీయ సిద్ధాంతాలను స్వయముగా తెలుసుకోవలెనని కుతూహల పడడమున్నూ సహజమే. అందుకోసము మధ్యాహ్న సమయప్పుడు అభ్యర్థి ఫాక్టరీ గేటు దగ్గరకుపోయి మధ్యాహ్న భోజనము కోసము ఫ్యాక్టరి పనివాళ్లు అందరూ బయటికివచ్చే పర్యంతమున్నూ కనిపెట్టుకొని ఉంటాడు. ఆ కార్మికులందరికిన్నీ తన విషయము ఉపన్యాస మూలకముగా చెప్పుకొంటాడు. అంతేకాదు. సాయంకాలమప్పుడు వివిధ ప్రదేశాలలోనూ సభలుచేసి అభ్యర్థి ఉపన్యాసముచేస్తాడు. ఒకప్పుడు బహిరంగసభలు మైదానాలలోనూ ఒకప్పుడు విశాలమయిన భవనాలలోనూ వీలుబట్టి అవసరాన్ని బట్టి జరుగుతూ ఉంటవి.

అభ్యర్థి ప్రయోజకుడయితే దీర్ఘోపన్యాసాలు చేయడు. క్లుప్తముగా ముచ్చటగా మూడు ఘక్కలు చెప్పి ఓటర్లను ప్రశ్నించమని కోరుతాడు. మహా నిష్కర్షగా ఓటర్లు ప్రశ్నలు వేస్తారు. అభ్యర్థి జవాబు చెపుతాడు. ఒక్కొక్కప్పుడు ఓటర్లు అభ్యర్థిని వేళాకోళము చేస్తారు. ఎద్దేవా చేస్తారు. మహా జటిలమయిన ప్రశ్నలువేస్తారు; అంటే కొంచెమించుమించు అభ్యర్థి తాహతును ఓటర్లు పరీక్ష చేసివేస్తారు అన్నమాట. ఓటర్ల ప్రశ్నలకు సరిఅయిన జవాబులు యుక్తియుక్తమయిన జవాబులు చెప్పలేకపోయినాడంటే వానిపని అయిపోయింది అన్నమాటే. ఉపాయముగానూ - ఛలోక్తులతోనూ - సహేతుకముగానూ ఓటర్ల ప్రశ్నలకు సమాధానము చెప్పగల అభ్యర్థి ప్రయోజకుడు.

పోలింగ్‌రోజు

ఓట్ల పోలింగ్ రోజున పాఠశాలలు పోలింగ్ స్టేషనులుగా మార్చివేస్తారు. పోలింగ్ రోజున తెల్లవారే సరికి స్థానిక ప్రభుత్వమువారు నియమించిన అధికారులు వచ్చి పోలింగ్‌కు అవసరమయిన అన్ని ఏర్పాట్లూ చేస్తారు.

ఉదయము నుంచి సాయంత్రము చీకటి పడేవరకున్నూ పోలింగ్ స్టేషనుకు ఓట్లు యివ్వడానికి ఓటర్లు వస్తూ ఉంటారు. పోలింగ్ స్టేషన్ ఆవరణములో ఏ విధమయిన ఓటింగ్ ప్రచారమున్నూ సాగిందరాదు.

ఓటరు స్వయముగా తనంతట తాను ఎవరికి ఓటు ఇచ్చేదిన్నీ నిర్ణయించుకొంటాడు. పోలింగ్ ఆఫీసరుకు తన పేరు చెప్పుకొంటాడు. ఆ పేరు ఓటర్ల జాబితాలోఉన్న పేరుతో విలియూపేసి దాని బాలెటుచీటి ఓటరుకు అందిస్తాడు. ఆ బాలెటుచీటినిబట్టి ఎవరు ఓటుచేసిందీ తెలుసుకోడానికి వీలుఉండదు. ఆ బాలెటు చీటిమీదనున్న అభ్యర్థులపేరుకు ఎదురుగుండా ఏపేరుకు ఓటుచేయదలచుకొంటే ఆపేరుకు ఎదురుగుండా × మార్కు పెడుతాడు. ఆ తరువాత ఆ బాలెటు చీటిని బాలెటుపెట్టె కంతలోనుంచి లోపలికి వేస్తాడు. ఈ విధముగా బాలెటు అంతా అతిరహస్యము సాగిపోతుంది.

వెనుకటి పద్ధతి

పూర్వము ఓట్లు ఆరోజురాత్రి కానీ మరునాడు కానీ లెక్కవేసేవారు. ఇప్పుడు అట్లాకాదు. యుద్ధము కొలువులో ఉన్నవారిఓట్లు పోస్టులో రావలెను. దేశాంతరాలలో ఉన్న స్త్రీల ఓట్లున్నూ పోస్టులో రావలసి ఉంది.

అభ్యర్థుల సమక్షములో రిటర్నింగ్ ఆఫీసరు ఓట్లులెక్క తయారు చేస్తాడు. ఏ అభ్యర్థికి అయితే ఎక్కువ ఓట్లువస్తవో ఆ అభ్యర్థి ఆ నియోజకవర్గానికి ఎన్నిక అయినాడని నిర్ధారణ చేస్తారు.

కన్సర్వేటివ్ పక్ష నాయకుడు జాతీయ ప్రభుత్వప్రధాని విన్‌స్టన్ చర్చిల్

చర్చిల్ మంత్రి పూర్తిపేరు విన్‌స్టన్ లియొనార్డు స్పెన్సర్ చర్చిల్. 1874 సంవత్సరము 30 నవంబరు తేదీన పుట్టినాడు. లార్డ్ రండాల్ఫ్ చర్చిల్ కొమారుడు. తల్లి అమెరికాదేశస్థురాలు. హారోలోనూ సాండర్‌స్టులోనూ చదువుకొన్నాడు. 1895 సంవత్సరములో బ్రిటిషుదండులో కొలువుకు కుదురుకొన్నాడు. 1897 లోనూ 1899 లోనూ వలసరాజ్యాలకోసం బ్రిటిషువారుచేసిన యుద్ధాలలో పనిచేసినాడు. దక్షిణాఫ్రికా యుద్ధము లో "మార్నింగ్ పోస్టు" అనే పత్రికకు యుద్ధవార్తా విలేఖరిగా పనిచేసినాడు. బోయర్లు ఇతనిని ఖయిదీ చేసినారు. ఖయిదీలో నుంచి తప్పించుకొని పారిపోయినాడు. 1900 సంవత్సరము పార్లమెంటుకు కాన్సర్‌వేటివ్ సభ్యులు గా ఎన్నుకొన్నారు. టారిఫుల విషయములో జోసెఫ్ ఛేంబరులేను ప్రతిఘటించినాడు. స్వేచ్ఛా వర్తకము ఉండవలెనన్నాడు. లిబరల్ పక్షములో చేరినాడు. 1905 లో వలసరాజ్యాలకు సహాయ కార్యదర్శి అయినాడు. దక్షిణాఫ్రికా ఫెడరేషను పద్ధతిని పెంపొందించినాడు. ట్రేడ్ బోర్డుల శాసనము (1908) కు కారకుడు. 1912 బిషు హోం రూలు బిల్లును ఆమోదించినాడు. అడ్మిరాలిటి లో ఫస్టులార్డుగా ఉద్యోగము చేసి అనేక సంస్కరణలు తీసుకొని వచ్చినాడు. 1914 సంవత్సరములో యుద్ధము వస్తుందని ముందుగానే చెప్పినాడు. నౌకాబలము విషయములో యుద్ధము (1914-18) వచ్చినందువల్ల చర్చిలు చెప్పినట్లుగా చేయడానికి వీలులేకుండా పోయింది. యుద్ధములో ప్రాచ్యరంగ యుద్ధము సాగించినాడు. అయితే అతనికి కావలసిన సరుపాయాలన్నీ లేకపోయినందువల్ల అనుకొన్నవన్నీ చేయలేక పోయినాడు. 1915 లో మంత్రివర్గములో ఉండడానికి ఇష్టములేక రాజీనామా ఇచ్చినాడు. యుద్ధములో ప్రాన్సు రంగములో పాల్గొన్నాడు. అప్పుడు లాయిడ్ జార్జి చర్చిల్ను పిలిపించి ఆయుధాగార మంత్రిగా నియమించినాడు. 1918-21 యుద్ధమంత్రి - విమాన శాఖామంత్రి. 1922 లో బిషు పరిష్కారానికి అంగీకరించినాడు. అప్పుడాతడు బోల్షివిక్కు సిద్ధాంతాలకు వ్యతిరేకి అయినాడు. లిబరల్ పక్షమువారు అందుకు ద్వేషించినారు. ఆయన నియోజక వర్గమువారే ఆయన్ను పనికిరాడన్నారు. అంతటితో బరమించకొని యుద్ధసిద్ధాంతము మీద పెద్ద గ్రంథము వ్రాసినాడు. అవి ఆరు వాల్యూములు. 1924 లో తిరిగి రాజకీయాలలో పాల్గొన్నాడు. కన్సర్‌వేటివ్ సభ్యుడుగా పార్లమెంటులో తయారయినాడు. బాల్డిన్ మంత్రాంగములో ఈయన ఖజానా మంత్రి.

1930 లగాయతు యుద్ధం ఆరంభము అయ్యేవరకున్నూ ఏ పదవిలోనూ లేడు. కాని విదేశాంగ వ్యవహారాలలో చాలా శ్రద్ధతీసుకొన్నాడు. ఉపన్యాసాలు చేస్తూనూ వ్యాసాలు వ్రాస్తూనూ ఉండేవాడు. 1933 లో జర్మనీలో నాజీ రాజ్యము ఏర్పడగానే ప్రపంచానికి రాబోయే ఉపద్రవాన్ని గమనించినాడు. వెంటనే విమాన బలాన్ని వృద్ధిచేయవలెనన్నాడు. స్పెయిన్ విప్లవ సమయములో బ్రిటిషువారు తటస్థముగా ఉండవలెనన్నాడు.

యుద్ధము ఆరంభము కాగానే ఫస్టులార్డ్ ఆఫ్ అడ్మిరాలిటి అయినాడు.

చర్చిల్ మహావక్త : గొప్ప రచయిత. అనేక ఉద్గ్రంథాలు యుద్ధవిషయాలను కూర్చి రచించినాడు.

కన్సర్వేటివ్‌పార్టీ చరిత్ర

కన్సర్వేటివ్ పార్టీ సంప్రదాయంగా బ్రిటిష్ పార్లమెంటులోని కుడిపక్షం. ఈ పార్టీ జాతీయ తత్వమూ, సామ్రాజ్య తత్వమూ అందరికీ తెలిసినవే. వీరి ఆర్థిక కార్యక్రమంలో మిత సుంకాల పద్ధతి, సామ్రాజ్య ప్రత్యేక సౌకర్యాల పద్ధతీ ఉన్నది. ధనవంతులూ, పెద్ద పెద్ద వ్యాపారస్థులూ ఈ పార్టీలో ఉన్నారు.

ఈ పార్టీ 1924 నుంచీ, మధ్యలో రెండుసంవత్సరాలు మినహా పరిపాలన చేస్తూవచ్చినది.

1935 లో జరిగిన ఎన్నికలలో పోలయిన 2,20 లక్షల ఓట్లలో 1,04,96 వేల ఓట్లు ఈ పార్టీకి వచ్చాయి, కామన్సుసభలోని 6, 5 స్థానాలలో 375 వీరికి లభించాయి.

పట్టణ వార్తలు

పాండురంగ భజనమండలి

పార్కుటౌను కృష్ణప్ప సేట్రీవీధి నెం 6 గృహంలో మహారాష్ట్ర శ్రీ పాండురంగ భజనమండలి యాజమాన్యమున రేపురాత్రి 9-30 గంటలకు శ్రీమాన్ బెంగుళూరు జగన్నాథ భాగవతులచే మాయాబజారు హరికథ కాలక్షేపం జరుపబడును.

మదరాసు రిక్షా కార్మికుల బహిరంగ సభ

28-7 45 వ తేదీ శనివారం సాయంకాలం 5-30 గంటలకు మద్రాసు రిక్షా కార్మికుల బహిరంగసభ విక్టోరియాపబ్లికు హాలునకు దెముకనైపున కార్పొరేషను పార్కులో జరుగును.

స్టీటు కాన్సిలు సభ్యులయిన ఆనరబుల్ మొసలిగంటి తిరుమలరావు గారు అధ్యక్షత వహించెదరు.

రిక్షా కార్మికుల కష్టములనుగురించి హైకోర్టు రిటైర్డుజడ్జి అయిన రావన్ బహదూర్ వి. భాష్యమయ్యంగారునూ, శ్రీ బి. జగన్నాథదాసు, ఎం. ఎ. ఎం. ఎల్. విజయూరి రంగాచార్యులు (శ్రేష్ఠరీ మద్రాసు మహాజనసభి) భాగవతుల లక్ష్మీనారాయణ మొదలగువారు ఉపన్యసింతురు.

జాతకఫలములు

జననతేది, జన్మకాలఘడియలుగాని, ప్రస్తుత వయస్సులో 2 అరచేతుల ముద్రలుగాని పంపినచో జాతకుని ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము, సంతానము ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకు గాని, 1 నం॥ వరకు మాసవారీ ఫలములకుగాని రు 1-4-0 అగును.

మేనేజరు, శ్రీ ఆంధ్రజ్యోతిపాలయం, గోపాలపురము.

(వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.



సిబాకో

రైస్ హల్లర్ స్క్రీన్స్ నంబర్లు 1, 7

మంచి పెంపరులో తయారైనవి. మన్నికకలవి. మీ వర్తకులవద్ద కొనండి. లేక, ఇండస్ట్రీస్ అండ్ ట్రేడ్స్ కార్పొరేషన్ 109. మింట్‌స్ట్రీట్. మద్రాసు వద్ద కొనండి.

గొర్రెరాలు! గొర్రెరాలు!!

కలకలు బంగారు - కాలలకిచ్చును. పొట్టు లేకుండచ్చును.

ఉంగరములు

ఇవి బంగారు గిల్టుకేసినవి కాదు. లోపల లోహపు కడ్డీమీద బంగారు లేపి తొడిగబడి యుండి. కొద్ది బరీదుకి ఎక్కువ గారంటీ.

ఉంగరము 1-కి రూ. 10-0-0.

ఇ. పి. రాగి రూ. 0-10-0.

టి.సి. నాగలింగప్ప&కో

280. వార్‌డాక్సులోడ్.

పి. టి. మద్రాసు.

ఏజంట్లు:- శ్రీ ఇ ఎస్. తిమ్మప్పశెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.

LEPROSY & LEUCODERMA.

Acute or chronic - partial or all over the body how long and what causes, cured radically and permanently in four weeks by our safe, sure, world-wide reputed and tested Herbal home-treatment, Guaranteed cent percent success. Particulars on request, KAMALA WORKS(A P.), Panchpota, Bengal

ఇవిగో మంచి విత్తనాలు తిరిగి దొరకును!

యుద్ధప్రతిబంధకములలోగూడ, మేము తోటలయజమానులకు శ్రేష్ఠమైన విత్తనాలు సప్లయిచేస్తున్నాము. అందువల్ల, యీ మంచి విత్తనాలపై మీరు ఆధారపడవచ్చును. శ్రేష్ఠమైన విత్తనములను సప్లయిచేయుటలో 60 యేండ్లకుపైగా నుండి మేము పేరు గాంచియున్నాము.

Pocha's Seeds Satisfy!

PESTONJEE P. POCHA & SONS

ESTD. 1884 • NAPIER ROAD POONA

ఆరోగ్యము, బలము, ఆనందమునకు



మాత్రమే వాడుడు.

బహుమతులహామలలో ప్రరిచోట అమ్మబడును.

తిరుత్తణిలో ఆణికృత్తిగ తెప్పోత్సవము

తిరుత్తణిలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి ఆణికృత్తిగ తెప్పోత్సవము 1945 ఆగస్టునెల 2 వ తేది మొదలు 6 వ తేదివరకు 5 రోజులు వైభవముగా జరుగును. ఆగస్టు 2 వ తేదిన కృత్తిగ.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవాలయ జీర్ణోద్ధరణమునకు మహాపంభాభిషేకమునకు ధనసహాయ మొనరింప విజ్ఞాపన. ఈ నిధికి గాను రూ. 1, 5, 10 మదింపుగల టిక్కట్లు దేవాలయమువద్ద విక్రయింపబడును.

కె. దొరస్వామినాయుడు, యెక్సిక్యూటివ్ ఆఫీసరు.

కృష్ణా పుష్కరాల సందర్భమున బెజవాడలో మా 37, 38 ప్రదర్శనశాలలను దర్శించండి.

వేణి: సమస్త తలవ్యాధులను నివారించి, తలవెంట్రుకలను అందముగా, దట్టముగా, పొడుగుగా పెంచును.

మోహన్ ఆల్లా హెయిర్ ఆయిల్: శాస్త్రయుక్తముగా తయారు చేయబడినది. మెదడును చలువపరచి, దీర్ఘమైన కేశములను పెంపొందించుటలో సాటిలేని తైలము.

మోహన్ కోకోలాల్: శిరోజములవృద్ధికి, సౌకుమార్యానికి శాస్త్రీయమైన పద్ధతులతో చేయబడిన నారికేళ తైలము.

మోహన్ పరిమళ అముదము: సౌందర్యవంతమైన, ఆకర్షణీయమైన శిరోజములు, నిగనిగలాడుచూ పట్టువలె అముదమును ఉపయోగించుట వలన పెరుగును.

మోహన్ స్నో: ముఖమునందు మొటిమలు, మచ్చలు లేకుండా చేసి ముఖలావణ్యమును పెంపొందించును.

మోహన్ సిరా: వ్రాయుటకు మన్నుటగా నుండును.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:

మోహన్ కెమికల్ వర్క్సు (Regd)

బెజవాడ.

సప్లయికాకపోవుట దురదృష్టము

రాబిన్‌సన్స్ పేటెంటు బార్లీ

కాని నేటి వ్యాపార దిగుమతులు జరుగుట కష్టముగా నుండుటచే అది సప్లయి కాలేదు.

ఒక శతాబ్దికి పూర్వము నుండి వాడబడుచున్నది

కుష్ఠు వ్యాధి

రోగము పూర్తిగా నయమై మూమూలు ఆరోగ్యం కల్గినది

మరెట్టి వికారములు కలుగుననిభయంలేదు

భ్రమరమారి ఆశ్చర్యమైన గుణ మిచ్చినది

ఒక రెట్లు వ్రాయుచున్నారు.

"పది సంవత్సరములు కుష్ఠు రోగము పీడించినది. కష్టము సహింపలేక ప్రతిదినము ఆత్మహత్య చేయుటకు ప్రయత్నించుచుంటిని. ఒకదినము నా బంధువు డొకడు వచ్చి భ్రమరమారి పుచ్చుకొనుటకు నాకిచ్చెను. నాకు విశ్వాసము లేకపోయినను, నా బిత్తిమము గురించి యొకరు చెప్పిరి గదా ఖరీదు ప్రమాదమైనదే యైనను, తైలము, పైలము వాడుచు చేస్తిని. ఆశ్చర్యమైన గుణ మిచ్చినది. ఇపుడు నేను పరిపూర్ణమైన ఆరోగ్యము కలిగి యున్నాను. మరెట్టి వికారములు కలుగునని కూడా నాకు సందేహము తోచదు.

(సం) కరుణానిధానము, గోపాలపురం

కుష్ఠు వ్యాధితో బాధపడుచున్నవారు, వారి వ్యాధిలక్షణము లన్నియు పూర్తిగా తెలుపుచు దినువు చిరునామాకు వ్రాసినచో, తగిన సలహాయున్ను - ఔషధమున్ను పంపబడును.

రాజవైద్య బి. యస్. రావుగారి

గంజాం ఆయుర్వేదిక్ ఫార్మసీ

బరంపురం.

గాంధీ జోస్యులు

భవిష్యత్తు గురించి 5 ప్రశ్నలకు బదులు రు. 1-0-0 వి. పి. ఖర్చు 0-5-0. జయవశీకరణి అద్భుత యంత్రం. రు. 3. జాతకనకటం, శేష ఫలము ప్రయోజనం వృత్తి తెలుపవలెను. హనుమాన్ ఆశ్రమం, తిరుత్తణి. M. S. M.

పనికిపోవటానికే భయపడేవాడు

చేతులనొప్పికి అతడు తాళుకోలేకపోయేవాడు

అయితే కృష్ణైన్ అతన్ని చక్కబరిచింది

చేతులు, కీళ్ల వాతంవల్ల అతడు యమయాతనపడ్డాడు. పనికి పోవటానికే భయపడేవాడు. అటువంటివాడు యీరోజున పనంటే బహు వుత్సాహంగా వున్నాడు. అతని జాబు చూడండి:—

"నేను కీళ్ల వాతంతో బాగా బాధపడ్డాను" అని అతడు వ్రాస్తున్నాడు. "కీళ్ళలో బాధవల్ల భరించ లేక పోయేవాణ్ణి. పనిలో ప్రవేశించటానికే భయం వేసేది. రెండు మందులు వాడి చూచాను. ఈ కీళ్ళనొప్పులకు ఏమి లాభంలేకుండాపోయింది."

"కృష్ణైన్ సాల్ట్సు వాడి చూడ మని కొందరు సలహా యిచ్చారు. ఒక సీసా వాడేటప్పటికి గుణం కనిపించింది. దాన్ని విడువక వాడుతూ వచ్చాను. ఇపుడు పని చేయడమంటే బహు వుత్సాహంగావుంది."

—ఎస్. బి.

కండరములలోను కీళ్లలోను మూత్ర సంబంధమైన ఆమ్లపు పలుకులు చేరిపోవుటవల్ల కీళ్ల నొప్పులు ప్రారంభ మవుతవి. కృష్ణైన్ సాల్ట్సు మీ లివరుకు మూత్ర పిండాలకు వుత్తేజం కలిగించి, అవి సక్రమంగా పని చేసేటట్లు తోడ్పడుతవి. ఈ విధంగా లోపలి కల్మషమంతా మటుమాయమవుతుంది.

కృష్ణైన్ సాల్ట్సు గొప్ప కెమిస్టు లందరి వద్దను స్టోరులలోను దొరుకుతుంది.

చర్మవ్యాధులు

నీషడిత్తం మానే (Chaulmoogra Oil) చర్మవ్యాధులన్నిటికి బాగుగా పనిచేయును. ఒక గ్యాలను, 4 గ్యాలనుల ప్యాకింగులలో మాత్రమే అమ్మబడును. గోపినాథ్ అండ్ కో. ఫేమేరి — మదరాసు

16 ఏళ్లక్రితం బ్రిటన్‌లో ఏర్పడిన కార్మికప్రభుత్వ పతన కారణాలు

దేశాన్ని ఎదుర్కొన్న సమస్యలను సంబాళించుకోవడంలో అప్పటినాయకులుచూపినఅసమర్థత

నిరుద్యోగం పోగొడుతామనీ, వ్యాపారం పెంపొందేటట్లు చేస్తామనీ చేసిన వాగ్దానాల భంగపాటు

బ్రిటన్‌లో 1929 నుంచి 31 వరకూ పరిపాలన సాగించిన కార్మిక ప్రభుత్వం పతన మవడానికి, ఆ పిక్కట్టుమల్లే కార్మిక ప్రభుత్వం అంటూ ఏర్పడే అవకాశాలు లేక పోవడానికి 'కారణా భేమిటా' అన్న విషయమై శ్రీ. డి. హెచ్. కోల్ 'దిపిపుల్స్ ఫ్రంట్' అనే పుస్తకంలో ఇట్లా వ్రాశాడు:

ఆ ప్రభుత్వానికి దురదృష్టం పట్టిన మాట నిజం. అట్టే చిక్కులు లేనట్లు కనిపించిన పరిస్థితులలో ఆ ప్రభుత్వం ఏర్పడింది. యుద్ధానంతరం ప్రపంచాన్ని ఎదుర్కొన్న విషమస్థితి గతులు తొలగుచున్నట్లే కనిపించింది. బ్రిటన్‌లో ప్రధానపరిశ్రమలలో నిరుద్యోగసమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ, మిగతా వ్యాపారాలు బాగానే సాగుతూన్నందున డబ్బు సమృద్ధిగా దొరకదనుకోవడానికీ, దానితో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నించెదను వీలులేదనుకోవడానికీ కారణం కనపడలేదు.

కార్మికపక్షమూ, లిబరల్ పక్షనాయకుడు లాయిడ్ జార్జీ ఉభయులూకూడా ఈ సమస్యనూదనే ఎన్నికలలో పోటీచేశారు. నిరుద్యోగులకూ, పడిపోయిన పరిశ్రమలకూ కొత్తమార్గాలు చూపిస్తామని వాగ్దానం చేశారు.

వైదేశిక విషయాలలో కూడా దృప్తధం ఆశావహంగానే కనిపించింది. ధేశాలు ఆయుధ విసర్జనకు కొంతవరకూ సిద్ధపడుతున్నట్లు కనిపించింది. నష్టపరిహారాల మొత్తం మొదట అన్నదానికంటే తగ్గవచ్చు ననిపించింది. సుంకాలు తగ్గించి, అంతర్జాతీయ వ్యాపారం పెరిగేటట్లు కూడా ఏదో చేయవచ్చు ననిపించింది.

సుష్టుగున మెజారటీ లేదు

ఇదిట్లా ఉండగా, అధికారంలోకి వచ్చిన కార్మిక పక్షానికి సుష్టుగున మెజారటీ లేదు. పరిపాలన కొనసాగించాలంటే వారికి లిబరల్ పక్షం తోడ్పాటు అవసరమైంది. వెంటనే తీసుకోవలసిన చర్యల విషయంలో ఈ ఉభయపక్షాలవారూ ఒకే ఉద్దేశంతోనే ఉన్నారు కూడా. వీటన్నిటినీ బట్టి ఏమైనాసరే ఈ ప్రభుత్వం రెండు మూడేళ్ళబాటు సవ్యంగా సాగవచ్చునే అనిపించింది.

తప్పటడుగులు

కాని కొద్దిమాసాలలోనే ఆ ఆశలన్నీ అడుగంటడం ఆరంభించాయి. మున్ముందు రానే మాగ్నోల్డు నాయకత్వాన ప్రభుత్వమే తప్పటడుగులు వేయ మొదలు పెట్టింది. ఆర్డర్ హెంరన్ చేతుల్లో ఉన్న అంతర్జాతీయ వ్యవహారాలలో తప్పు మిగతా అన్ని విషయములలోనూ ప్రభుత్వము ఉత్సాహం చురుకుతనం చూపడానికి బదులు జడత్వం వహించింది.

ముఖ్యంగా నిరుద్యోగ సమస్యా పరిష్కారం విషయంలో, లిబరల్ పక్షంవారి అమోదం తగినంత ఉన్నప్పటికీ, ప్రభుత్వము తాను చేయవలసినది, తగినంత చురుకుగా చేయలేదు.

పార్లమెంటు వ్యవహారాలనిర్వహణంలో కూడా ప్రభుత్వం అసమర్థత కనపరిచింది.

వీటితో ప్రభుత్వం అంటే నిరాశ బాగా వ్యాపించింది.

పులిమీదపుట్ర

పులిమీద పుట్రగా 1929 లోనే అమెరికా వ్యాపార కేంద్రమైన వాల్‌స్ట్రీట్‌లో ఒక భీతావహం వ్యాపించింది. ఆ దెబ్బతో ప్రభుత్వాన్ని పెద్దచిక్కు ఎదుర్కొన్నది. ప్రపంచ ఆర్థికస్థితి గిరగా పోవడం మొదలైంది. నిరుద్యోగం ప్రబలనారంభించింది. సుంకాలు మళ్లీ పెరగడం ప్రారంభించాయి. 1924 నుంచీ యూరపుకు వస్తున్న అమెరికను పెట్టుబడి ఆగిపోయింది.

1930 నాటికే ఈ ప్రభుత్వం ఎన్నో చిక్కులను ఎదుర్కొంటున్నది. 31-వసంతకాలం నాటికి ఇబ్బందులన్నీ ఇరుక్కుపోయింది.

బ్రిటిషు పెట్టుబడిదారులు యూరపుకు అమెరికను పెట్టుబడులు ఆగిపోయిన అవకాశాన్ని వినియోగించుకొని లాభాలు బాగుపరచాలని అక్కడికి పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. ప్రపంచ వ్యాపారం పడిపోయింది.

బ్రిటన్లో పౌను విలువ తగ్గిపోయింది. ఎగుమతులు చాలా పడిపోయాయి. దిగుమతులు మాత్రం తగ్గలేదు. లండన్‌లో డబ్బు నిలవ చేసుకొన్నవాళ్లు, పౌను విలువలో విశ్వాసం పోవడంవల్ల బంగారం యా పేణా తమ డబ్బును తీసివేసుకోవడం ప్రారంభించారు. బాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ నుంచి బంగారం ప్రవాహం కట్టి బయటకు పోవడం ప్రారంభించినది.

ఇటువంటి ఆర్థిక చిక్కులకాలం ఎడమపక్షంవారి ప్రభుత్వానికి మరింత ప్రతికూలం. పెట్టుబడిదారీ ప్రభుత్వం అయితే పెట్టుబడిదారులకు అందులో విశ్వాసం ఉంటుంది. ఎడమపక్షంవారి ప్రభుత్వంలో వారికెప్పుడూ విశ్వాసం ఉండదు. అందులోనూ ప్రభుత్వం బలహీనంగా ఉన్నప్పుడు మరీనూ. పైగా ఇటువంటి చిక్కువచ్చినప్పుడు సహకారం సంకరిస్తే ప్రభుత్వం పడిపోతుంది కదా అన్నభావం ఒకటి ఉంటుంది.

1931 లో చిక్కులు ఎక్కువైనకొలదీ మాక్డొనాల్డు ప్రభుత్వంలో పెట్టుబడిదారుల విశ్వాసం పూర్తిగా నశించడం ప్రారంభమైనది.

బలహీనత

ప్రభుత్వం బలం గలదైతే ఎట్లాగోట్లా పరిస్థితిని ఎదుర్కొనేది. కాని మాక్డొనాల్డు ప్రభుత్వం బలహీనమైనది. పైగా ఈ ప్రభుత్వం ఏమిచేస్తే బాగుంటుందన్న విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోయింది. నిజానికి ప్రభుత్వంలోనివారికే ఏమి జరుగుతున్నదో తెలియదు. రాజకీయవేత్తలకు ఆర్థికవిషయాలు అగమ్యగోచరమే మామూలే.

అప్పట్లో ప్రభుత్వం బంగారపు ప్రమాణాన్ని తోసి రాజని, బంగారం బయటికి పోకుండా చేయవలసింది. అది చేసినట్లయితే పౌనుకు తగిన విలువ ఉండి, ఎగుమతి దిగుమతులు పరిస్థితులకు అనుగుణంగా ఉండేవి.

కాని కార్మికపక్షప్రభుత్వం ఈ పని చేయడం కష్టం. చేసినట్లయితే పెట్టుబడిదారీ వర్గాలు విరుచుకుపడేవి. ఈ ప్రభుత్వం దేశాన్ని నాశనంచేస్తోందని పత్రికలు గోలపెట్టేవి. తర్వాత వచ్చిన జాతీయ ప్రభుత్వం ఇదేపని చేసినప్పుడు దేశం ఒప్పుకొన్నా కార్మికపక్ష ప్రభుత్వమే ఆపని చేస్తే గగ్గోలు పుట్టేది.

అవకాశం పోయింది

ఏమైనా మాక్డొనాల్డు ప్రభుత్వం తనకు వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకొన్నది. ఈ ప్రభుత్వనాయకుడు ఆంతర్యంలో సోషలిస్టు కాదు. పైగా అప్పటికప్పుడే అతడు ప్రత్యర్థులతో కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పరచడానికి ప్రయత్నాలు సాగించాడు. అతని తర్వాతి అతనంతవాడైన ఫిలిప్ స్నోడెన్ స్వేచ్ఛా వ్యాపారమూ కావాలంటాడు. బంగారపు ప్రమాణమూ ఉండాలంటాడు. సోషలిస్టు ఐనవాడు ఆ పరిస్థితులలో ఏదో ఒక్కటే ఉండాలనాలి. తర్వాత అతడే పెట్టుబడిదారీ వర్గాల సలహాతో దానిని అంగీకరించాడు. మొదట్లోనే ఆపని చేసినట్లయితే పార్టీ ప్రతిష్ఠ కాపాడేవాడు. కాని అది జరుగలేదు.

మంత్రివర్గంలోని మిగతా వారంతే, ఈ పెద్దలిద్దరూ అడలు చారిని సంప్రతించే వారేకారు. అయితే వారు చేసిన సరైన పని ఒకటుంది. 'పౌనుపు'వల్ల బంగారం ప్రమాణం నిలపాలనీ, అందుకోసం నిరుద్యోగులకిచ్చే వేతనాలను తగ్గించాలనీ అన్న ఖజానా శాఖసభ్యుని మాటలను మాత్రం వారు వినలేదు.

ఏమైతే నేం, అనివార్యమైన విఘాతం రానే వచ్చింది మాక్డొనాల్డు కోరిన జాతీయప్రభుత్వం ఏర్పడినది. అతని తోటివారిద్దరు ముగ్గురు అతనితో శత్రు గుడారంలోకి చేరిపోయారు. కాన్ని కార్మికపక్షం నాయకులూ, అంగులోని పెద్దలూ చలించలేదు. ఆగ్రహంతో, విభ్రమంతో, క్రోధంజరిగినదే అన్నక్రోధంతో, ఓడిపోయామే అన్న ఊలుకుతో వారు కన్సర్వేటివ్‌లకూ లిబరల్ పక్షంవారికీ ఎరుకలిచ్చి ఎన్నికలలో పోటీచేశారు.

అపూర్వ పరాజయం

1931-లో తిట్టించిన అటువంటి పరాజయం ఏ పార్టీకి కలగలేదు. సోషలిస్టులంటే అభిమానం కలవారు కూడా వారికి ఓట్లివ్వడానికి ముందుకురాలేకపోయారు. కార్మికపక్షం ఆ ఎన్నికలలో పాల్గొనడం నాయకుడు లేక చెల్లాచెదరుగా ఉన్న సేనలు యుద్ధంచేసినట్లుగా జరిగినది. ఎన్నికలు ఏ సమస్య మీద జరుగుతున్నాయో నిర్ధారించుకోవడానికి కూడా అవకాశం లేకపోయినది. ఒక్కమాటలో, పైనాపారనే విధంగా, కార్మికపక్షం ప్రతిష్ఠ బురదలో కలిసిపోయినది. ఒకసారి పోయిన ప్రతిష్ఠను తిరిగి సంపాయించుకోవడం కష్టాతికష్టం.

కావలెను

ప్రాథమిక పాఠశాల తరగతుల విద్యార్థులకు హిందీలో చదువు చెప్పగల ట్రెయిన్డు (trained) టీచరు కావలెను. విద్యా విషయికమగు యోగ్యత, ఉపాధ్యాయవృత్తిలో గల అనుభవము, కోరు జీతము తెలుపుచు దరఖాస్తులను మేనేజరు, కృష్ణా సిమెంటు వర్క్సు, మంగళగిరి పోస్టుకు పంపుకొనవలెను.

మొదటి తరగతి ఫిట్టర్లు, టర్నర్లు,

మోల్డర్లు, పనిముట్లు తయారుచేయువారు, నెలకు రు 100/- లు అంతకుపైబడిన జీతమునిచ్చి, కటక్ జిల్లా, బరాంగ్‌లోని శ్రీ గుర్గా గ్లాస్ వర్క్సునందు పనిచేయుటకు కావలెను. ఆభ్యర్థులకు పెక్కు గంవర్సనాల అనుభవ ముండవలెను.

యోగ్యతాపత్రముల నకళ్లతో దరఖాస్తులు మేనేజరుచేర పంపుకొనుడు.

అనకాపల్లి మ్యూనిసిపల్

హయ్యర్ ఎలిమెంటరీ స్కూలులలోని విద్యార్థులకు పేనుపని నేర్పు టీచరు (Rattan Work Instructor) 20-½-24-2/2-30 స్కేలులో కావలెను. 1714 Edn ది 27-7-1939 గవర్నమెంటు ఆర్డరు ననుసరించి యోగ్యతలు, వయస్సు కులము దరఖాస్తులలో వ్రాసి యీ ఆఫీసుకు 31-7-45 తేదీలోగా పంపవలెను.

మ్యూనిసిపల్ ఆఫీసు, అనకాపల్లి, తే 15-7-1945 — జె. మోహనరావు, కమీషనరు.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజుకోర్టు

Suit No. 746 of 1945.

వాదులు:-C. K. పళనివేలుచెట్టి అండ్ సన్సు.

ప్రతివాదులు:-కొండిలేటి వెంకట్రామయ్య శెట్టి, M. గోవిందసామినాయుడు.

వాదులు మీమీద రు 305-4-6 లకు తెచ్చిన పైదావా 31-7-1945 వాయిదా వేయబడినది. ఆరోజు మీరు హాజరుకాకున్న మీ పరోక్షమున విచారణ జరుగును.

R. వెంకటసుబ్బారావు, వాది వకీలు.

21-7-1945. 8, స్ట్రింజర్ వీధి, మద్రాసు

ఆటోమాటిక్ పిస్టల్ (ఆత్మరక్షణకు):

ఒకసారి ఆరు గుండ్లను ప్రేల్చును. కొంగలు, క్రూర మృగముల బారి నుండి తప్పించుకొనవచ్చును, నైపెన్సు అవసరంలేదు. గుండ్లతో ఒకటి రు 8 ల చొప్పునను రు 12/- పోస్టేజి ప్యాకింగుదు. 1/4/-. ప్రతి ఆర్డరుతోను ఒక బొమ్మ చేతి గడియారం ఉచితం. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.

CALCUTTA WATCH CO, (Sec 396)
Post Box No. 12203, Calcutta.

కుష్ఠు, బొల్లి

వగైరా మేహవ్రణ, సెగ, నవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స: క్యాంబలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.





నేడే

హెచ్. ఎం. వి. వ్యాపారు లందరియొద్ద దొరుకును.

ప్రకాశ్ పిక్చర్స్ "రామరాజ్య" నుండి "భరతకీ ఏక్ సన్నారి"

గీతమునకు తెలుగు కూర్పు

మాస్టర్ వి. జే. వర్మ & మల్లికార్జునరావు

N. 18769 { భరత సావిత్రిమణి 2 భాగములు



బెజవాడ శ్రీ రాజరాజేశ్వరీ నాట్యమండలి

N 18770 { తారాశశాంకం
N 18775 { నాటకము— 12 భాగములు
పెట్టు నెం.316



నాదస్వర విద్వాన్ తిరువెంగాడు పి. సుబ్రహ్మణ్యం పిళ్ళై

N 18926 { జాలంధర శివగురుపరనె

"హిస్ మాస్టర్స్ వాయ్స్"

తామర, గజ్జి, యెగ్జిమా

అన్నిరకముల చర్మవ్యాధులను పోగొట్టుటకు వాడుడు

జెరమ్సు కుట్టీర్

గుడ్డలకు మరకకాదు. కెమిస్టు లందరివద్దను స్టోరులలోను దొరకును.

హోల్సేలు: Purandas Ranchhoddas & Sons General Bazar, Secunderabad (Dn)

నేడు నేర్చుకొనే వాడు రేపు ఒక వృత్తిలో నిపుణుడు



యుద్ధానంతర పారిశ్రామికాభివృద్ధికి ఇండియాకు అనేకమంది టెక్నీషియనులు కావాలి. ఈ క్రింద తెల్పబడిన వృత్తులలో దేనినయినా మీరు టెక్నికల్ ట్రెయినింగ్ స్కీము క్రింద ఉచితంగా నేర్చుకోగలరు. నేర్చుకొని, ఉత్తమమైన టెక్నికల్ ఉద్యోగానికి అర్హులు కాగలరు. ఉచిత తరిఫీదుతోపాటు తరిఫీదు కాలములో మంచి స్టయిపెండు ఇవ్వబడుతుంది. తరిఫీదు పూర్తి అయిన తరువాత ఇండియా రక్షణ శాఖలలో మంచి టెక్నికల్ ఉద్యోగం ఇయ్యబడుతుంది. యుద్ధం ముగిసిన తరువాత సివిల్ పరిశ్రమలో మంచి ఉద్యోగం సంపాదించుకోగల నైపుణ్యం, అనుభవం మీకు కలుగును.

నేడే చేరి, మీ భావితీవితాన్ని భద్రం చేసుకోండి!

ఈ క్రింది వృత్తులలో తరిఫీదు ఇవ్వబడుతుంది:

(1) ఎలక్ట్రీషియన్స్, మిల్‌రైట్స్, పేంటర్స్ మేకర్స్, టూల్‌మేకర్స్.
(2) ఎంజిన్ లర్నర్స్, ఫిట్టర్స్, మెషినిస్టులు, టర్నర్స్.
(3) బాయిలర్-మేకర్స్, ఎంజిన్ డ్రయివర్స్, గ్రైండర్స్, వెయింటర్స్, ప్లంబర్స్.

* యోగ్యతలు *

వయస్సు 17½ నుంచి 30 సంవత్సరాలు.

(1) తరగతికి అభ్యర్థులు కొద్దిగా ఇంగ్లీషు తెలిసివుండాలి. ఇంగ్లీషు అంకెలలో చిన్న లెక్కలు చెయ్యగలగాలి.
(2) తరగతికి అభ్యర్థులు తమ స్వంత భాషలో వ్రాయడం, చదవడం తెలిసివుండాలి ఇంగ్లీషు అక్షరాలు తెలిసివుండాలి. ఇంగ్లీషు అంకెలలో చిన్నలెక్కలు చెయ్యగలగాలి.
(3) తరగతికి అభ్యర్థులు తమ స్వంత భాష చదువను, వ్రాయను తెలిసివుంటే చాలు. ఇంగ్లీషు తెలియనక్కరలేదు.

పూర్తి వివరాలుగల ప్రోస్పెక్టస్‌కు ఈ క్రింది చిరునామాలకు ఇప్పుడే వ్రాయండి

ప్రొవిన్షియల్ పబ్లిసిటి అండ్ రిక్రూటింగు ఆఫీసరు,
టెక్నికల్ ట్రెయినింగు స్కీము,
C/o నేషనల్ సర్విస్ లేబరు బ్యూరో,
మంచర్ మహల్, కెథిడ్రల్ P. O., మద్రాసు.

AAA 1058

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు వచ్చే సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నీడే వక శాస్త్రమైన మీయొక్క అడ్రసును, ఎదోవక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడుదొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తి వలని సుఖము, ఎవరితోనైనా స్త్రీత్తన్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవళంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేసినతేదీ లగాయతూ వక సంవత్సరంలోపల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షవలనానే తెలుస్తుంది మేము జ్యోతిష విద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ! ఇది తప్పని తలచువారే స్తే ఇచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-30)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P .M.) Jallunder City

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ప్రకటన

తిరుత్తనిలో ఆడికృత్తిక

యుద్ధసుచే ఏర్పడిన పరిస్థితులవలన ఆగస్టు 1, 7 తేదీల మధ్య తిరుత్తనిలో జరుగు పై ఉత్సవము సంవర్భమున యం. అండ్ యస్. యం. రైల్వేవారు ఎట్టి ప్రత్యేక బండ్లనుగాని వేయుటలేదనుకు చింతించుచున్నారు. మరియు టిక్కెట్టు రుసుములలో ఎట్టి తగ్గింపు గాని యివ్వబడలేదు.

అన్ని రైళ్లలోను స్థలము పూర్తిగా నిండియున్నది. గనుక ఈ ఉత్సవమునకు రైలుమీద ప్రయాణముచేయవద్దని ప్రజలకు గట్టిగా సలహా ఇవ్వబడినది.

అరడుగాని దీనికొరకు కనుపెట్టు కొనుడి

'హేజలీన్ స్నో'

క్రీమ్ పౌడర్

అతిశ్రేష్ఠమైన 'హేజలీన్ స్నో' యొక్క శ్రేష్ఠమైన గుణములు ఇట్టివనుచూడు అది పొరకమండరంగుల రెండున్నూ గుణాలు ఆకర్షణం [illegible] 'హేజలీన్ స్నో' కొరకు స్థలము లేదు యుద్ధకాలములో అవసరమగుగా ఉపయోగించుటకు [illegible] 'హేజలీన్ స్నో' కొద్దిగా దొరికినను ఈ క్రీమ్ అతిశ్రేష్ఠమైనది గనుక దానికొరకు ఆగి కనుపెట్టు కొనుడి

బరోజ్ వెల్‌కం అండ్ కంపనీ, లండన్ (ఇంగ్లాండ్) అండ్ బొంబాయి

BURROUGHS WELLCOME & CO, LONDON (ENGLAND) & BOMBAY
(The Wellcome Foundation Ltd)

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty Street, G. T. Madras.